RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 216 మంగళవారం 04 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-


## ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




- సబితా ఇంద్రారెడ్డి సెటైర్లు
- కల్యాణ లక్ష్మీ చెక్కులు అందజేయక పోవడంతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు
- అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ప్రభుత్వం పనితీరు మారడం లేదు

## పదేళ్ల పాలనపై.. కేసీఆర్, కిషన్‌రెడ్డి

# చర్చకు సిద్ధమా ?



- గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన
- నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి c సీఎం శంకుస్థాపన
- భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు
- ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందిc

గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. "పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు.గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు

- వివరాలు 2 లో

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేటీఆర్ డెడ్‌లైన్

- ఆ తర్వాత చేసేది అదే అంటూ కీలక ప్రకటన
- మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్ అయిన పిల్లర్‌ను రిపేర్ చేయకుండా రైతులను గోస పెడుతున్నారు
- కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తడి దుంకినాయన
- సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభం




కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్ అయిన పిల్లర్‌ను రిపేర్ చేయకుండా రైతులను గోస పెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సోమవారం కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు

- వివరాలు 2 లో

## ట్రంప్ సుంకాల యుద్ధం తర్వాత మోడీ ప్రభుత్వం చర్యలో ఉంది




- కేంద్ర మంత్రి అన్ని సమావేశాలను రద్దు చేసుకుని
- అకస్మాత్తుగా అమెరికా పర్యటన
- ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత ఆయన ఈ పర్యటన
- 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
- సుంకాల కోతలపై ప్రత్యేక చర్చలు




## రేవంత్.. మార్చి ఎనిమిది మీకు డెడ్‌లైన్

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక
- మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదు
- మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదు
- మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి

## గిర్ నేషనల్ పార్క్‌లో ప్రధాని మోదీ జంగిల్ సఫారీ




- సింహాలను కెమెరాలో బంధించిన మోదీ
- 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం' సందర్భంగా మోదీ జంగిల్ సఫారీ
- ఓపెన్ జీపులో ప్రధాన మంత్రి మోదీ సఫారీ

## కేంద్ర జల్‌శక్తిమంత్రి సీఆర్ పాటిల్‌తో

# సీఎం రేవంత్ భేటీ

- ఆ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రం హామీ ఇచ్చింది
- కృష్ణాజలాలు, పలు ప్రాజెక్టుల అనుమతులపై భేటీలో చర్చ
- ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీళ్లు తీసుకుంటోందని ఫిర్యాదు
- ట్రిబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి అంగీకారం
- త్వరలో మేడిగడ్డ మరో రెండు ప్రాజెక్టులపై జాతీయ డ్యాం భద్రత అథారిటీ నివేదిక



కృష్ణాజలాలు సహా గోదావరి ప్రాజెక్టులపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్? పాటిల్‌తో దిల్లీలో చర్చలు జరిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఆర్? పాటిల్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం కాగా పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు భేటీ తర్వాత వెల్లడించారు.

**డీపీఆర్ రాలేదని చెప్పారు :** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కేంద్ర మంత్రికి వివరించినట్లు చెప్పిన ఉత్తమ్? ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీళ్లు తీసుకుంటోందని ఫిర్యాదు చేసామన్నారు. కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని ఏపీ నీటి తరలింపును ఆపాలని కోరామన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఏపీ తీసుకునే 10 వేల క్యూసెక్కులను 5 వేల క్యూసెక్కులకు తగ్గించేందుకు హామీ ఇచ్చారని వివరించారు.

- వివరాలు 2 లో

## తెలంగాణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు విడుదల




నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఫలితాలు వెలువడాల్సి ఉంది

## మొదటిపేజీ తరువాయి

# పదేళ్ల పాలనపై.. కేసీఆర్, కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా?



తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాది" అని సీఎం అన్నారు.

# ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మీ డబ్బులు వస్తాయనే ఆశతో అప్పు చేసి ఆడపిల్ల పెళ్లి చేస్తున్నారని అన్నారు. సకాలంలో చెక్కులు అందజేయకపోవడంతో తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీ మేరకు కల్యాణ లక్ష్మీ డబ్బులతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు మారడం లేదని ఆరోపించారు. ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రేవంత్ సర్కార్‌కు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ప్రజాపాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. రాష్ట్రమంతా సమస్యల సుడిగుండంలో ఉందన్నారు. ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కూడా చేయలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని మండిపడ్డారు. మాటలు చెప్పుడు తప్ప చేతలు మాత్రం శూన్యమని అన్నారు. అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్తల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సునీత బాలరాజ్, లలిత జగన్, నిర్మలారెడ్డి, అంజయ్య, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు విడుదల



ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ పోరు ఫలితాలు వెలువడ్డాయి. నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్లా కొమురయ్య గెలుపొందారు.నల్గొండలోని వేర్‌హౌసింగ్ గోదాములో జరిగిన కౌంటింగ్‌లో శ్రీపాల్ రెడ్డి తన ప్రత్యర్థులైన అలుగుబెల్లి నర్సిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిపై విజయం సాధించారు. తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దీంతో అధికారులు ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో సిట్టింగ్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డిపై శ్రీపాల్ రెడ్డి గెలుపొందారు.వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో 24,139 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఇవాళ ఉదయం 8 గంటలకు మొదలైన కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 9 గంటలకు ముగిసింది. మొత్తం 25 టేబుళ్లలో కౌంటింగ్ నిర్వహించారు.మల్లా కొమురయ్య విజయం : మరోవైపు కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్లా కొమురయ్య విజయం సాధించారు. ఈ నియోజకవర్గంలో 2,50,106 మంది ఓటు వేయగా బీజేపీ మద్దతున్న కొమురయ్యకు 12,959 ఓట్లు వచ్చాయి. కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కౌంటింగ్ జరిగింది.ఈ విజయం వారిదే : ఈ విజయం ఉపాధ్యాయుల ఆత్మగౌరవమని శ్రీపాల్ రెడ్డి చెప్పారు. ఇది ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఇచ్చిన తీర్పు అని తెలిపారు. రాష్ట్రంలో పాఠశాల, ఉన్నతవిద్య కోసం కృషి చేస్తానని, ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలపై పోరాడతానని ఆయన ప్రకటించారు. విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలుపేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మరోవైపు కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం కౌంటింగ్ కొనసాగుతోంది. రేపటి వరకు ఫలితం రావొద్దని అధికారులు అంచనావేశారు.

# కేంద్ర జల్‌శక్తిమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి



ముచ్చుమర్రి నుంచి కూడా తరలించకుండా ఆపుతామని చెప్పారన్న ఉత్తమ్? గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు విషయాన్ని కూడా కేంద్ర మంత్రికి వివరించామన్నారు. అయితే ఆ ప్రాజెక్టుకు సంబంధించి తమకు ఎలాంటి ప్రతిపాదన, డీపీఆర్? రాలేదని కేంద్ర మంత్రి అన్నారని తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు వస్తే తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారని వివరించారు.

**ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి అంగీకారం :** తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలకు సంబంధించి ట్రైబ్యునల్-2లో విచారణ త్వరగా పూర్తిచేయాలని కోరామన్న ఉత్తమ్ పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ ప్రాజెక్టులకు ఏఐబీపీ లేదా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి నిధులివ్వాలని కోరామన్నారు. మోనికుంట వాగు, చిన్నకాళేశ్వరం, ఛనాఖా-కొరటా ప్రాజెక్టులకు కూడా నిధులివ్వాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కృష్ణా ప్రాజెక్టుల్లో వెంటనే టెలిమెట్రీలు ఏర్పాటుచేయాలని కోరగా వెంటనే ప్రక్రియ చేపడుతామన్నారని చెప్పారు. కృష్ణా జలాల వినియోగంలో రోజువారీ జోక్యం చేసుకోడానికి, ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి ఒప్పుకున్నారని తెలిపారు.

**అందుకు మేం సిద్ధంగా లేము :** తెలంగాణలో నికర జలాల ఆధారంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు కేటాయింపుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని కోరినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యను గోదావరిపైనా ఎదుర్కోడానికి తెలంగాణ సిద్ధంగా లేదని చెప్పారు."తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తరువాతే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది."

మేడిగడ్డ మరో రెండు ప్రాజెక్టులపై జాతీయ డ్యాం భద్రత అథారిటీ చేస్తున్న విచారణ నివేదికను త్వరగా ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరగా త్వరలో నివేదిక ఇస్తామని చెప్పారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# రేవంత్.. మార్చి ఎనిమిది మీకు డెడ్‌లైన్



మొదటిపేజీ తరువాయి

మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదు అంటూ ఘాటు విమర్శలు చేశారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తుచేశారు.మహిళలకు ఇచ్చిన హామీల సాధనకై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి 10వేల పోస్టుల కార్డులు సేకరించారు. అనంతరం, పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్‌కు పంపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హామీల అమలుపై మార్చి 8(మహిళా దినోత్సవం)న ప్రకటన చేయకపోతే 10వేల మంది మహిళలు పదివేల గ్రామాల్లోకి వెళ్తారు. లక్షలాది పోస్టు కార్డులు తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తాం.మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమాదేవి పేరు పెట్టాలి. ఈ విషయంలో మేము కూడా కేంద్రానికి లేఖ రాస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు.. ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్‌కు పోలిక లేదు.ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్ప పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది. 18ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలి' అని డిమాండ్ చేశారు.

# ట్రంప్ సుంకాల యుద్ధం తర్వాత మోడీ ప్రభుత్వం చర్యలో ఉంది

మొదటిపేజీ తరువాయి

వాణిజ్య చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర మంత్రి పియూష్ గోయల్ అమెరికా పర్యటనను ప్రారంభించారు. ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఈ సమాచారాన్ని అందించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత ఆయన ఈ పర్యటనను ప్లాన్ చేసుకున్నారు.పియూష్ గోయల్ పర్యటన అకస్మాత్తుగా జరిగిందని, మార్చి 8 వరకు ముందుగా నిర్ణయించిన సమావేశాలను రద్దు చేసుకుని ఆయన వెళ్లిపోయారని అధికారులు తెలిపారు. ఆయన పరిశ్రమల మంత్రి కూడా.ఈమెయిల్ ద్వారా వ్యాఖ్య కోసం పంపిన అభ్యర్థనకు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించలేదు. గత నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా, 2025 నాటికి వాణిజ్య ఒప్పందంలోని మొదటి విభాగంలో పనిచేయడానికి రెండు దేశాలు అంగీకరించాయి, 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో.భారతదేశంతో సహా వాణిజ్య భాగస్వాములపై ఏప్రిల్ ప్రారంభం నుండి పరస్పర సుంకాలను విధించాలనే ట్రంప్ ప్రతిపాదన ఆటోల నుండి వ్యవసాయం వరకు ఉన్న రంగాలలోని భారత ఎగుమతిదారులను ఆందోళనకు గురిచేసింది, సిటీ రీసెర్చ్ విశ్లేషకులు సంవత్సరానికి 7 బిలియన్ల నష్టాలు సంభవించవచ్చని అంచనా వేస్తున్నారు.ఈ అంశాలపై చర్చించనున్నారు.ఈ పర్యటన సందర్భంగా, భారతదేశంపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడానికి పియూష్ గోయల్ అమెరికా పరస్పర సుంకాలపై స్పష్టత కోరనున్నారు.సుంకాలను తగ్గించడానికి మరియు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడానికి భారతదేశం ఇచ్చే రాయితీలు మరియు వాణిజ్య ఒప్పందాలను కూడా వారు చర్చించవచ్చని ప్రభుత్వ వర్గాలలో ఒకటి తెలిపింది.జనవరితో ముగిసిన పది నెలల్లో భారతదేశం తన అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అయిన వాణిజ్యం దాదాపు 8% వృద్ధి చెంది 106 బిలియన్లకు పైగా పెరిగింది, భారతదేశం వాణిజ్య మిగులును కొనసాగించింది.రసాయనాలు, లోహ ఉత్పత్తులు మరియు



ఆభరణాలు - తరువాత ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్ మరియు ఆహార ఉత్పత్తులు - పరస్పర సుంకాలకు అత్యంత హాని కలిగించే రంగాలు అని విశ్లేషకులు అంటున్నారు.

**సుంకాల కోతలపై ప్రత్యేక చర్చలు**

ఆటోమొబైల్స్ మరియు రసాయనాలు సహా పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాల కోతలపై చర్చలకు భారతదేశం సిద్ధంగా ఉందని, అయితే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించాలనే ఒత్తిడిని భారతదేశం వ్యతిరేకిస్తోందని, ఇది లక్షలాది మంది పేద రైతులను దెబ్బతీస్తుందని వాదిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి, భారతదేశం ఇప్పటికే అనేక వస్తువులపై సుంకాలను తగ్గించింది.

# గిర్ నేషనల్ పార్క్‌లో ప్రధాని మోదీ జంగిల్ సఫారీ



మొదటిపేజీ తరువాయి

ఓపెన్ జీపు ప్రధాని మోదీ మూడు రోజుల గుజరాత్ పర్యటనలో నేడు చివరి రోజు. 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం' సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఇక్కడ జంగిల్ సఫారీని ఆస్వాదించారు.ఈ మూడు రోజుల పర్యటన కోసం ప్రధాని మోదీ శనివారం (మార్చి 1) సాయంత్రం జామ్‌నగర్ చేరుకున్నారు.ఆయన ఇక్కడ అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం ఆయన సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేశారు. దీని తరువాత, ఈ రోజు అతను జంగిల్ సఫారీని ఆస్వాదిస్తూ కనిపించాడు.సోమనాథ్ ఆలయంలో ప్రార్థనలు చేసిన తర్వాత, ప్రధాని మోదీ ఆదివారం రాత్రి గిర్ జాతీయ ఉద్యానవనంలోని రాష్ట్ర అటవీ శాఖ అతిథి గృహం సింగ్ సదన్ చేరుకున్నారు. అతను రాత్రికి ఇక్కడే విశ్రాంతి తీసుకున్నాడు. దీని తరువాత, మేము ఈ రోజు (మార్చి 2) ఉదయం జంగిల్ సఫారీకి వెళ్ళాము. ప్రధానమంత్రి మోదీ జంగిల్ సఫారీకి సంబంధించిన కొన్ని చిత్రాలు వెలువడ్డాయి, ఇవి ఆయన ప్రత్యేక శైలిని వెల్లడిస్తున్నాయి.ప్రధాన మంత్రి మోదీ సఫారీ కోసం ఓపెన్ జీపు ఎక్కారు. ఆ సమయంలో ప్రధాని మోదీ చేతిలో కెమెరా పట్టుకుని కనిపించారు. వారు సింహాల ఫోటోలు క్లిక్ చేయడం కూడా కనిపించారు.అంతకుముందు, ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి ట్విట్టర్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నాడు, మన గ్రహం యొక్క అద్భుతమైన జీవవైవిధ్యాన్ని రక్షించడానికి మరియు పరిరక్షించడానికి మన నిబద్ధతను పునరుద్ఘాటిద్దాం. ప్రతి జాతి కీలక పాత్ర పోషిస్తుంది. భవిష్యత్ తరాల కోసం వాటి భవిష్యత్తును కాపాడుకుందాం. వన్యప్రాణుల సంరక్షణ మరియు రక్షణకు భారతదేశం అందిస్తున్న సహకారం పట్ల మనం గర్విస్తున్నాము" అని ఆయన అన్నారు.గిర్ వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన కార్యాలయంలో జరిగే జాతీయ వన్యప్రాణుల బోర్డు సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహిస్తారు. %చీదీబొ%లో ఆర్మీ చీఫ్, వివిధ రాష్ట్రాల సభ్యులు, ఈ రంగంలో పనిచేస్తున్న %చీ+ూ%ల ప్రతినిధులు, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్లు మరియు వివిధ రాష్ట్రాల కార్యదర్శులు సహా 47 మంది సభ్యులు ఉన్నారని తెలుసుకోండి.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేటీఆర్ డెడ్‌లైన్

మొదటిపేజీ తరువాయి

ఎర్రటి ఎండల్లో కూడా చెరువులు మత్తడి దుంకినాయని గుర్తుచేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని విమర్శించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం, కాంగ్రెస్ అంటే శనీశ్వరం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డలో జరిగిన కుట్రపూరిత ప్రమాదాన్ని సాకుగా చూపించి కేసీఆర్‌పై ఉన్న కోపం, ద్వేషంతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయేలా రేవంత్ సర్కార్ చేస్తోందని ఆరోపించారు.సిరిసిల్ల, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో సాగునీరు లేక వ్యవసాయం సంక్షోభంలో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం నుంచి నీళ్లు తీసుకొచ్చి కేసీఆర్ మల్కపేట రిజర్వాయర్‌లో పోస్తే, దేవునిగుట్ట తండాలో రైతులు సాగు చేసేవారని అన్నారు. ఇప్పుడు కూడా మించిపోయిందేం లేదు.. మేడిగడ్డ పర్రెను రిపేర్ చేసి నీళ్లు ఇవ్వొచ్చు.. కానీ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సిరిసిల్ల జిల్లాలో వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇలాగే వ్యవహరిస్తూ చూస్తూ ఊరుకోం.. 48 గంటల్లో నీళ్లు విడుదల చేయాలి.. లేకపోతే సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఛాంబర్ ఎదుట స్వయంగా ధర్నా చేస్తా అని కేటీఆర్ హెచ్చరించారు.'కేసీఆర్‌పై కోపం ఉంటే రాజకీయంగా తలపడాలి, రైతులను గోస పెట్టొద్దు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 450 మంది రైతులను పొట్టన పెట్టుకున్నాడు. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌లో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోలేదు. రైతు బంధును కూడా ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వానికి కరెంటు ఇచ్చే తెలివి లేదు, నీళ్లు ఇచ్చే తెలివి లేదు' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను కాపాడాలన్నారు. సాగు నీళ్లు



విడుదల చేయక పోతే, అన్నదాతలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వినికిడి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్.

40 మంది చిన్నారులకు వినికిడి యంత్రాలను అందజేసిన ఎంవి ఫౌండేషన్



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్ :** ప్రాథమిక దశలో గుర్తిస్తే వినికిడి సమస్యలకు చికిత్స అందించవచ్చని తెలంగాణ రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. వరల్డ్ హియరింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మీనాక్షి వెంకట్ రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది చిన్నారులకు వినికిడి యంత్రాలను అందజేశారు.సికింద్రాబాద్ లోని గాంధీ మెడికల్ కాలేజ్ ఆలుమ్ని భవనం, సెమినార్ హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మానవ శరీరంలో ఏదైనా అవయవం పని చేయనప్పుడే దాని విలువ తెలుస్తుందని ఆయన అన్నారు. పుట్టిన చిన్నారి శబ్దం విని దానిని గ్రహించకపోతే మాటలు కూడా రావని అందుకే శిశువుగా ఉన్నప్పుడే పిల్లలకు చికిత్స అందించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా మూడేళ్ల లోపు చిన్నారులకు మాత్రమే కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేస్తున్నామని, దానిని త్వరలో ఐదేళ్ల వయసు వరకు పొడిగించనున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా కేవలం ఒకటే చెవికి మాత్రమే ఉన్న పథకాన్ని రెండు చెవులకు కూడా చికిత్స చేసేందుకు త్వరలో అనుమతి విడుదల చేస్తామని చెప్పారు. కోఠి లోని ఈ ఎన్ టి ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ ద్వారా కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ల కోసం పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆదేశిస్తామని ఆయన అన్నారు. గాంధీ ఆసుపత్రిలో కూడా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీకి అవసరమైన సామాగ్రిని సమకూరుస్తామని తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్లలో ఆడియోలాజిస్టులను నియమిస్తామని చెప్పారు.ఎం.వి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జివి. సేతురామన్ మాట్లాడుతూ 2013లో సేవలు ప్రారంభించిన తమ ఫౌండేషన్ ఇప్పటివరకు రెండు లక్షల మంది చిన్నారులకు వినికిడి పరీక్షలు నిర్వహించిందని, 2700 మంది పిల్లలకు దాతల సహకారంతో వినికిడి యంత్రాలను సమకూర్చడం జరిగిందని అన్నారు. పద్మారావు నగర్ లోని తమ సిటీ సెంటర్లో పిల్లలకు వారి తల్లులకు స్పీచ్ తెరపీ పై శిక్షణ ఇస్తున్నామని, వినికిడి సమస్యలు ఉన్న పిల్లలను సమానంగా అన్ని అవకాశాలు కల్పించాలని తమ ఫౌండేషన్ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్ రాజకుమారి, ఈ ఎన్ టి విభాగం హెచ్ఓడి డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్, దాత ఆదినారాయణ,గాంధీ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి ఆర్ లింగమూర్తి, పూర్వ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ఎంవి ఫౌండేషన్ ట్రస్టీ వసంత సేతురామన్, డైరెక్టర్ డాక్టర్ రంగనాథ్, మురళి నటరాజన్, ప్రసాదరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.తమ పిల్లలకు వినికిడి శక్తి పరీక్షలను నిర్వహించి, ఉచితంగా వినికిడి పరికరాలను అందజేసిన ఎం.వి ఫౌండేషన్ కు వివిధ జిల్లా నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# చిన్న గూడూరు మండలంలో ఉన్న అన్ని గ్రామాల చెరువులను ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లను నింపాలి

ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించాలి

చివరి ఆయకట్ట వరకు నీళ్లు అందిస్తాం అన్న రేవంత్ సర్కార్ వట్టి మాటలేనా

ఇరిగేషన్ ఎస్సీ కి వినతి పత్రం ఇచ్చిన ఎల్ హెచ్ పి ఎస్, జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్, సేవాలాల్ సేన చిన్న గూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్



**మహబూబాబాద్ రూరల్ తెలంగాణ సేన :** చిన్నగూడూరు,మండలంలోని అన్ని గ్రామాల చెరువులను ఎస్సార్ ఎస్పి కాలువ ద్వారా నీళ్లను నింపాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్, సేవాలాల్ సేన చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ మహబూబాబాద్ జిల్లా ఇరిగేషన్ ఎస్సీ నరసింహారావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినతి పత్రం సమర్పించిన అనంతరం ఆంగోత్ చందూలాల్, బాదావత్ సురేష్ లు మాట్లాడుతూ.... చిన్న గూడూరు మండల వ్యాప్తంగా ఎస్సారె-స్పీ కాలువ ద్వారా చెరువులను నింపాలని, అతి వర్షాలు వచ్చి చెరువులకు గండ్లు పడటంతో, చెరువులో ఉన్న నీళ్లు కిందికి వెళ్లిపోయి, బావులలో భూగర్భ జలాలు తగ్గిపోయాయని అన్నారు. రైతులు భూగర్భ జలాలు పడిపోవడంతో, పంటలకు నీళ్లు సరిపోక, చేతికొచ్చిన పంట ఎండిపోయే దశకు చేరుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో చెరువులను నింపి, మత్తడి పోసే విధంగా ఉండటంతో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఎస్సారెస్పీ కాలువలో నీళ్లు చూద్దామన్నా కూడా కరువైన పరిస్థితి నెలకొని ఉంది. రేవంత్ రెడ్డి సర్కార్ చివరి ఆయకట్టవరకు నీళ్లు అందించి రైతుల పంట పొలాలకు నీళ్లు అందించే బాధ్యతను తీసుకుంటా అన్న రేవంత సర్కార్, నేటికీ నీళ్లు వదలక పోవడం అంటే ప్రజల పట్ల, రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి రైతులకు నీళ్లు వదిలి వారి యొక్క పంట పొలాలకు నీళ్లు అందించే విధంగా తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బోడ చందులాల్ పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరగాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్‌కి పాలాభిషేకం

టిపిసిసి కోఆర్డినేటర్ కొప్పుల మధు



**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్ :** మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని ఉపాధిహామీ కూలీలకు ఆరువేలరూపాయలు కూలీల బ్యాంకు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమచేసిన సందర్భంగా మల్లాపూర్ గ్రామ ఉపాధిహామీ కూలీలు మరియు గ్రామా ప్రజలు సంతోషముతో మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ అనుమల రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ బట్టి విక్రమార్క గారికి క్షిరాబిక్షేకం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి కోఆర్డినేటర్ కొప్పుల మధు మాట్లాడుతూ మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 50 సంవత్సరాలుగా మరొక పార్టీ కండువా మార్చకుండా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకులు చిలువేర్ లింగం గౌడ్ ఏఐసీసీ అధ్యక్షులుగా రాజీవ్ గాంధీ గారు ఉన్నపుడు పార్టీ సభ్యత్వం తీసుకొన్నారని నాటి నుండి నేటి వరకు తాను ఏ పార్టీ మారలేదని భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆదర్శమని వారికీ సన్మానం చేసి కార్యకర్తల కష్టంతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధ్యమైనది వరంగల్ డిక్లరేషన్ లో భాగంగా నాడు ఇదే ఉపాధి హామీ కూలీల వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాని గెలిపించండిని అధికారంలోకి వచ్చిన తర్వాత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని రాహుల్ గాంధీగారి సందేశాన్ని ప్రతి గడపకు తెలియజేశాము ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ మాట నిలబెట్టుకున్నదని ప్రజలు అభివృద్ధి వైపు ఆలోచించాలని ఇందిరామ రాజ్యంలో ప్రజా పాలనలో మన ప్రజా ప్రభుత్వం మన పాలమూరు ముద్దు బిడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఇక పాలమూరు అభివృద్ధి ప్రగతికి పోరు బిడ్డ మన రేవంతన్న సారధ్యంలో పాలమూరు ఖిల్లా పసిడిమాగానికి ఇక ప్రగతి పదం ఆరంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు సుగుణమ్మ, సరోజ, లక్ష్మమ్మ, ఇదమ్మా,చేన్నమ్మ,నరసమ్మ, మంగమ్మ, అనిత,రాధా, అలివేల,యశోద, కిష్టమ్మ, బుచ్చమ్మ, లక్ష్మమ్మ, యాదమ్మ, పుల్లమ్మ, అమృతమ్మ, పార్వతమ్మ, అలివేల, మమత, వెంకటయ్య, బాలకృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి సర్వేలో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్న సిపిఎం పార్టీ





**జూబ్లీహిల్స్, తెలంగాణ సేన న్యూస్ :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, బోరబండ సైట్ త్రీ లోని సంతోష్ నగర్ లో, ఇంటింటికి తిరిగి సర్వే చేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.స్థానిక ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులకు విన్నవించడం జరిగింది.ప్రధానంగా సంతోష్ నగర్ చెన్నకేశవ స్వామి గుడి వద్ద ఆ చుట్టుపక్క ప్రాంతాల్లో రాత్రిపూట మందుబాబులు అరాచకాలు ఎక్కువయ్యాయని సీసీ కెమెరాలు బిగించాలని బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయకులను కోరారు అదేవిధంగా బస్తీలో ఒక లైను మొత్తం కరెంటు లైన్ తరచూ పది ఇళ్లకు ప్రతి రోజూ కరెంటు పదిసార్లు పోయి వస్తుందని ఆ లైను మార్చాలని అక్కడ ప్రజలు కోరారు. ఇంకొక లైను మొత్తం ఇళ్లకు ఆనుకొని షార్ట్ షర్టు తరచూ వస్తుందని దానిని మార్చాలని కోరారు. కొన్ని స్ట్రీట్ లైట్స్ కొత్తగా వేయాలని కూడా కోరారు.ఇంకా వ్యక్తిగతంగా ఎక్కువగా వృద్ధాప్య వికలాంగ పింఛన్లు ఐదు సంవత్సరాలు నుంచి అప్లై చేసుకున్న రావటం లేదని రేషన్ కార్డులు కోసం ఇప్పటికే అనేకసార్లు దరఖాస్తులు పెట్టుకున్న ఇప్పటికీ ఇవ్వలేదని ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు కోసం దరఖాస్తు చేసుకున్న.అయినా చాలామందికి కరెంటు బిల్లులు గ్యాస్ బిల్లులు మాఫీ కాలేదని సిస్టంలో మీ పేరు మీ అప్లికేషన్ నెంబరు అప్లోడ్ కాలేదని అధికారులు చెబుతున్నారని నాయకులకు ప్రజలు విన్నవించారు.సిపిఎం పార్టీ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు టి సాయి శేషగిరిరావు మరియు జాకటి స్వామి లు మాట్లాడుతూ అధికారులు ఆరు స్కీముల కోసం ప్రజాపాలన దరఖాస్తులు మళ్లీ ప్రజలకి అప్లై చేసుకోవటానికి అవకాశం ఇవ్వాలని.ప్రభుత్వం చెప్పినట్లు ప్రతి నాలుగు లేక మూడు నెలలకు ఒకసారి ఈ ప్రోగ్రాం ఉంటుందని వాగ్దానం చేసిందని అలాగే సంవత్సరాల తరబడి పింఛన్లకు రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న ఇదిగో అదిగో అంటున్నారు.ఇంతవరకు చేతికి అందలేదని అప్లై చేసిన వాళ్లందరికీ ఇస్తారా లేదా కొందరికే ఇస్తారా అయోమయంలో బస్తీల ప్రజలు ఉన్నారని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న కూడా అప్లై చేసిన అప్లికేషన్ వారి వద్ద ఉందో లేదో చెప్పటం లేదని మళ్లీ అప్లై చేయాలని చెబుతున్నారని దీని మీద ఒక క్లారిటీ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.త్వరలో వచ్చే సమస్యలన్నిటిని క్రోడీకరించి పరిష్కారానికై అధికారులకు నివేదించటం అప్పటికి పరిష్కారం కాకపోతే పోరాట బాట పట్టడమే సిపిఎం పార్టీ విధి విధానాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దిలేటి, ఏ ఆర్ నరసింహ, బాలయ్య, జ్యోతి, సత్యనారాయణ, శేషు, భవాని, మల్లీశ్వరి, షేక్ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో అలయన్స్ ఫౌండేషన్ ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అల్లు కృష్ణారెడ్డి



**తెలంగాణ సేన వరంగల్ న్యూస్ :** అలయన్స్ ఫౌండేషన్ గురించి ఉద్దేశించి మాట్లాడుతూ పి ,ఎం ,ఈ ,జి ,పి ద్వారా చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగం లేక ఖాళీగా ఉన్న వారి కోసం ఈ సంక్షేమ పథకాలు తీసుకు రావడం జరిగింది, గ్రామీణ ప్రాంతంలో ఉంటున్న వారికి చిన్న కుటీర పరిశ్రమల ద్వారా 10 లక్షల నుండి కోటి రూపాయల దాకా రుణాన్ని అలయన్స్ ఫౌండేషన్ ద్వారా బ్యాంకులు వారితో కన్సల్టై లోన్స్ ఇప్పియ్యడం జరుగుతుంది, ఏ కులాలు రాజకీయ అతీతంగా కాకుండా అలయన్స్ ఫౌండేషన్ లో మీరు భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఫిజికల్ అండ్ క్యాప్ట్ వారందరూ లోనికి అర్హులు ఫౌండేషన్ ద్వారా అన్ని లోన్స్ సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుంది దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కృష్ణారెడ్డి చెప్పడం జరిగింది , ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ కే రాములు, బిజెపి మాజీ ప్రెసిడెంట్ రావు పద్మ ,బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, జక్కుల రజిత 55 డివిజన్ కార్పొరేటర్ అలయన్స్ ఫౌండేషన్ డిస్టిక్ ఆఫీసర్ కె శ్రీనివాస్,అన్ని మండలాలు ఎం హ్ ఓ సుమన్ ,శ్రీనివాస్, అనిల్, పాల్గొనడం జరిగింది.

# వైభవంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం



**కీసర, తెలంగాణ సేన న్యూస్ :** జనహిత జానకి జీవన్ మానసిక దివ్యాంగుల పాఠశాల, అన్నపూర్ణ భారతి సేవ వంటశాల ఆవరణలో స్థల దాతల కోరిక మేరకు శ్రీ సిద్ధి వినాయక, శ్రీ బాలసుబ్రమణ్య, శ్రీ దక్షిణామూర్తి, లక్ష్మణ, హనుమత్ సమేత శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహెూత్సవం వైభవంగా జరిగింది. సోమవారం జరిగిన ప్రతిష్టాపన మహెూత్సవానికి గన్నవరం కీసరపల్లి భువనేశ్వరి పీఠాధిపతి శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామి, వారణాసి లోని కాశీ పీఠాధిపతి శ్రీ శ్రీ శివ నాగేంద్ర సరస్వతి స్వామీజీ, కీసరలోని శ్రీ సాయి ధామం పీఠాధిపతి శ్రీ రామచంద్ర ప్రభుజీ ల కర కమలముల చేత శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి విగ్రహాలకు ప్రాణప్రతిష్ట నిర్వహించారు. సమాజ హితం కోసం ఆర్తులకు చేయూతగా నిలిచి జనహిత సేవా ట్రస్టు అందిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను అతిథులు అభినందించారు. జనహిత సేవా ట్రస్టు ప్రతినిధులు, 300 మంది శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# కళాయాత్ర కరపత్రం ఆవిష్కరణ




**చౌటుప్పల్, తెలంగాణ సేన న్యూస్ :** స్థానిక ఎన్నికలు ఓటర్ చైతన్యం పై ప్రజా చైతన్య కళాయాత్ర కరపత్రాన్ని నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల కార్యాలయంలో సోమవారం రోజున ప్రజానాట్యమండలి మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఓటర్ చైతన్యం పై జిల్లా వ్యాప్తంగా మార్చి 5 నుండి 15 వరకు ప్రజా చైతన్య కళ యాత్ర జరుగుతుందని ఆయన అన్నారు.కవులు, కళాకారులని ఏకం చేసి, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఓటర్లనీ చైతన్యం చేయడం కోసం ఈ ప్రజా చైతన్య కళాయాత్ర జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటోజు సుదర్శన్ చారి, గాజుల అంజయ్య, గాలయ్య, లాలయ్య, గంగదేవి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముషీరాబాద్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. కార్యక్రమంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని దాదాపు కోటీ 79 లక్షల రూపాయల విలువజేసే 179 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం పద్మారావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వర ప్రసాదంగా నిలుస్తుందని అన్నారు.పేద ప్రజల పిల్లల పెళ్ళిళ్ళ ఖర్చు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కెసిఆర్ ప్రభుత్వ%శీ% అద్భుతమైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. పలు అలవి కాని హామీలను ఇచ్చిన ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.కార్పొరేటర్లు కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత రమేష్, తాసిల్దార్ ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ తో పాటు ప్రభుత్వ పథకాలకు ఎవరూ లంచాలు చెల్లించ రాదని, సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధికి సహకరించాలి

పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**తెలంగాణ సేన న్యూస్ వరంగల్ :** సోమవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎంఎల్ఏ నివాసంలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భాగంగా భూమిని కోల్పోయిన గాడే పల్లి గుంటూరు పల్లి రైతుల తో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సర్వేకు సహకరించాలని,భూసేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు అందించే పరిహారాన్ని ఇప్పిస్తామని రైతులకు చెప్పారు.రైతులు ప్రభుత్వానికి సహకరించి భూసేకరణలో ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా అధికారులకు ప్రభుత్వానికి సహకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి తమవంతుగా రైతులు సహకరించాలన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంతో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణ భూసేకరణ 10 సంవత్సరాలు వెనక్కి వెళ్లడం జరిగిందని అన్నారు.

# వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు



**శాలిగౌరారం, తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుకు నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు అందజేశారు. మార్చి 5న బుధవారం ఉదయం స్వామివారికి అమ్మవారికి,అభిషేక కార్యక్రమాలు అలంకరణ,శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ,మాన్యు సూక్త పారాయణం సిద్ధి లేపనం, దర్శనములు చేయనున్నారు. మధ్యాహ్నం శ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రభలు గ్రామ భజన భక్తులచే మహిళా కోలాట బృందాలచే గ్రామ ప్రజలచే ప్రదక్షిణలు, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పులిహోర ప్రసాదం వినియోగం చేయనున్నారు. రాత్రి 8 గంటలకు దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.వల్లాల గ్రామ మాజీ సర్పంచ్ భూపతి వెంకన్న ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్ ,ప్రముఖ సామాజికవేత్త చిటిప్రోలు సుధాకర్,మండల నాయకులు పుల్లూరి దేవేందర్,చిటిప్రోలు సుధాకర్,గుండ్లపల్లి శంకర్,నాగరాజు,కడారి అంజయ్య,భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న వల్లాలకు రావాలని ఎంపీకి ఆహ్వానం



**శాలిగౌరారం, తెలంగాణ సేన :** శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికను సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మార్చి 5న బుధవారం ఉదయం స్వామివారికి అమ్మవారికి,అభిషేక కార్యక్రమాలు అలంకరణ,శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ,మాన్యు సూక్త పారాయణం సిద్ధి లేపనం, దర్శనములు చేయనున్నారు. మధ్యాహ్నం శ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రభలు గ్రామ భజన భక్తులచే మహిళా కోలాట బృందాలచే గ్రామ ప్రజలచే ప్రదక్షిణలు,4 ఆంజనేయస్వామి దేవాలయం వద్ద పులిహోర ప్రసాదం వినియోగం చేయనున్నారు. రాత్రి 8 గంటలకు దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు నరిగే అంజి తదితరులు ఉన్నారు.

# కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలను పట్టుకున్నా పోలీస్ బృందం

మూగ జీవాలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ తాజుద్దీన్



**ములుగు జిల్లా ప్రతినిధి , తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా, చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న కంటైనర్. 2 వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 65 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పోలీస్ బృందం పట్టుకున్నారు. పట్టుకున్నారు. లారీ డ్రైవర్, క్లీనర్. ఎండి ఈసా, మారపాక రాజు, ఎండి అజిత్ అలీ ఖాన్, జియాముద్దీన్, లకావత్ బాలరాజు, సాంబశివుడు 6 ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా ఏటూర్ నాగారంకు చెందిన ఎండి ఈసా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు గోశాలకు తరలించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ పోటీ పరీక్ష



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** జాతీయ మెరిట్ స్కాలర్ షిప్ (%చీవీవీూ%) లో బాగంగా గత సంవత్సరం నవంబర్ -24 తేదీన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన స్కాలర్ షిప్ పోటీ పరీక్ష లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నుండి ముగ్గురు విద్యార్థిని, విద్యార్థులు యం. మహేందర్, బి. సహస్ర, యం. డి. సమీరా లు ఎంపిక కావడం వలన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారిని అభినందించడం జరిగింది. ఈ పథకంలో ఎంపికైన విద్యార్థులకు నాలుగు(4) సంవత్సరాలకు గాను( ప్రతి సంవత్సరం రూ. 12000/-చొప్పున )రూ. 48000/-మంజూరు చేయబడతాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ లాంటి పోటీ పరీక్షలలో పాల్గొనడం వల్ల విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందడమే కాక పోటీతత్వాన్ని అలవర్చు కోవడానికి ఉపయోగ పడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు . బి. రాజేష్, సౌరి అసంతీన, రాధిక, సురేష్ కుమార్,రవీందర్ రెడ్డి, రవి,రాజా మౌళి,రమేష్, సుజాత, నిర్మల, స్వామి, స్వరూప, పద్మ, శ్రీలత, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# బొజ్జ జంపయ్య వారి కూతురు వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కొత్తగూడ మండలం వేలుబెల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు బొజ్జ జంపయ్య విజయ దంపతులకు చెందిన ఏకైక కుమార్తె వారి వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆశీస్సులతో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.సుంకర బోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు.వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ వేలుబెల్లి మాజీ సర్పచ్.వజ్జ రమేష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సంపేట.వల్లపు రంజిత్ ఓబీసీ జిల్లా కార్యదర్శి. మాజీ సర్పంచ్ .అల్లాడి రాజు గ్రామ కమిటీ అధ్యక్షులు. కొత్తకొండ వెంకటేశ్వర్లు .సునీల్. రామారావు , కొక్కు సంపత్ .వజ్జా రమేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్.ఎస్ కే పాషా బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి. కోనూకటి మల్లారెడ్డి. ఏకాంబరం. కాస్నబోయిన యాకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రకటించిన హామీల సాధనకై కలెక్టరును కలిసిన మలి దశ తెలంగాణ ఉద్యమకారులు



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన** : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ 250 ఇంటి స్థలం,25000 వేల పింఛన్ సాధన కై గౌరవ మహబూబాబాద్ కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,సానుకూలంగా స్పందించిన మహబూబాబాద్ కలెక్టర్ అద్వైత్ కుమార్ మానుకోటలో గవర్నమెంట్ భూమి వందలాది ఎకరాలు ఉంది,అందులో తెలంగాణ సాధన కోసం తమ జీవితాన్ని త్యాగం చేసి జైలు జీవితాన్ని అనుభవించి ఎన్నో అటు పోట్లు ఎదురకున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని వారిని కోరినారు, తదనంతరం మహబూబాబాద్ శాసనసభ్యులు గౌరవ శ్రీ భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గారిని కలిసి విన్నవిస్తామని వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి సుధాకర్, దార్ల శివరాజు, హైమద్ ఖాన్, పుచ్చకాయల రామకృష్ణ, మంగళంపల్లి రాజకుమార్, సాయి అంబాల కుమార్, తక్కలపల్లి శ్రీనివాస్,చెక్కల అశోక్, అంబాల కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న రేఖా గౌడ్



**తెలంగాణ సేన** : వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని రేఖ గౌడ్ అన్నారు సోమవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మోకు దెబ్బ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగొని రేఖా గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, స్వామి దయ ఉంటే అంత మంచి జరుగుతుందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఈనెల 10న గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే



**హైదరాబాద్,తెలంగాణ సేన న్యూస్** : ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయడం కై ఈ నెల 10 న కార్యక్రమం తీసుకున్న టి యు జేఏసీ , (తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ) ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఐన ఎమ్మెల్సీ కోదండరాం సార్ ని కలిసి చర్చించడం జరిగింది . మిలియన్ మార్చ్ ని విజయవంతం చేయడం కోసం తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో భాగస్వాములు అయిన పార్టీలు ,ఉద్యమకారులు,కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, డాక్టర్లు, లాయర్ లు,అన్ని శాఖల ఉద్యోగస్తులు, కార్మికులు, కర్షకులు, సబ్బండ కులాలను భాగస్వామ్యం చేయాలని టి యు జేఏసీ కి సూచనా ఇచ్చారు .ఈ సందర్భంగా మార్చ్ 10న జరిగేటువంటి మిలియన్ మార్చ్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా అందరు పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .టి.యు జేఏసీ (తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ) ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా తీసుకొన్న ఈ కార్యక్రమంలో పూర్తిగా బాధ్యతతీసుకొని అందర్నీ ఇన్వాల్వ్ చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సెక్రటరీ జనరల్ ప్రపుల్ రామిరెడ్డి, కోశాధికారి చర్చల చంద్రన్న ప్రసాద్, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక, ఏ యాదగిరి,డోలక్ యాదగిరి పాల్గొనడం జరిగింది.

## సంజీవ్ స్వతంత్ర సినిమా పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహణ




**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్** : సంజీవ్ ఇండిపెండెంట్ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని రవీంద్ర భారతి, పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్ వేదికగా వైభవంగా నిర్వహించబడింది. ఈ ప్రత్యేక వేడుకకు తెలంగాణ ప్రభుత్వం భాషా మరియు సాంస్కృతి శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకుడు మరియు దర్శకుడు అజయ్ మంకెనపల్లి, ప్రముఖ నటి అలేఖ్య హారిక, సంజీవ్ సినిమా దర్శకుడు అనిల్ నక్కా, ప్రముఖ నటుడు వీరమనోహర్ కావలి, హరీష్ పలకుర్తి, అచ్యుత్ మరియు సినిమా బృందం పాల్గొని చిత్రానికి తమ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ గారు మాట్లాడుతూ, "స్వతంత్ర చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కొత్త ప్రతిభావంతులను ప్రోత్సహించడం ఎంతో అవసరం. తక్కువ ఖర్చుతో నిర్మించిన మంచి సినిమా ఇది. ఈ సినిమా బృందానికి నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు." అని తెలిపారు.సినిమా దర్శకుడు అనిల్ నక్కా మాట్లాడుతూ, "సంజీవ్ ఒక ప్రత్యేకమైన కథాంశంతో రూపొందిన సినిమా. తక్కువ బడ్జెట్‌తో ఉన్నతమైన నిర్మాణ విలువలతో రూపొందించిన ఈ చిత్రం, నిజ జీవిత సంఘటనల ఆధారంగా సాగుతూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తుంది. త్వరలో ఈ సినిమా ఓటీటీ ద్వారా విడుదల కానుంది." అని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి సినీ ప్రియులు, నాటక కళాకారులు, మరియు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై చిత్ర బృందాన్ని అభినందించారు. సంజీవ్ సినిమా త్వరలో ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రఘు,గజేంద్ర,లక్ష్మణ్ లను వెంటనే విడుదల చేయాలి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్** : చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మూలవాసి బచావో మంచ్ మాజీ అధ్యక్షులు రఘు మదియానిని అన్నయ్య పోలీసులు రాయపూర్ లో అక్రమంగా అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేయాలని పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాదులో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన విచ్చలవిడిగా కొనసాగుతున్నదని, మేధావులు హక్కుల ఉల్లంఘనలను ఖండించాలని చెప్పారు. ఆదివాసులపై జరుగుతున్న మారణ హోమానికి వ్యతిరేకంగా, పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా, పోలీస్ క్యాంపులకు వ్యతిరేకంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రజాస్వామికంగా ఉద్యమిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసి మూలవాసి బచావో మంచ్ పైన నిషేధం ఎత్తివేయాలని, రఘు గజేంద్ర లక్ష్మణ్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎల్సి ప్రధాన కార్యదర్శి నారాయణరావు, పిడిఎం అధ్యక్షులు రాజు, టీపీఎఫ్ నాయకులు కడమంచి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మూల్యాంకన శిబిరం

### ఆర్టిఫిషియల్ లింబ్ మ్యాను ఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాలు

**మర్చి 04 సరూర్నగర్ తెలంగాణ సేన న్యూస్** : వయోవృద్ధుల్లో, దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలోని వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగుల కు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణి నిమ్మిత్తం అసెస్ క్యాంప్ ఏర్పాటు చేయడం అయినది అని పి. రమేష్ నోడల్ ఆఫీసర్ (డి.డి ఆర్ సి ) సరూర్నగర్ తెలిపారు. డి. డి. ఆర్. సి సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 5న బుధవారం ఉదయం 10 గంటలకు డి.డి.ఆర్.సి సరూర్నగర్ నందు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రాజెక్టులోగల వయో వృద్ధులు దివ్యాంగులు ప్రత్యేక శిబిరానికి హాజరుకావాలని కోరారు. అర్హులైన వారిని గుర్తించి వారికి అవసరమైన ఉపకరణాలను అందించ నున్నామన్నారు. ప్రతి లబ్ధిదారులు ఈ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలన్నారు. వికలాంగ ధ్రువీకరణ పత్రం (కనీసం 40 శాంతం వికలాంగత తప్పనిసరి, అన్ని సహాయ పరికరాలు అనివార్యం.ఆదాయ ధ్రువీకరణ పత్రం లబ్దిదారు లేదా వారి సంరక్షకుల మొత్తం సంవత్సరానికి ఆదాయం రూపాయలు 2, లక్షల 70 వేలు లేదా అంతకంటే తక్కువ ఉన్న పత్రం. ప్రభుత్వ అధికారి లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ, లేదా బిపిఎల్ రేషన్ కార్డు లేదా వికలాంగ పింఛన్ ధ్రువీకరణ పత్రం ద్వారా జారీ చేయబడినది. లబ్ధిదారుని యొక్క ఆధార్ కార్డు.యుడిఐడి (యూనిక్ డిసబిలిటీ ఐడెంటి) కార్డు. తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

## తన చిత్రాల రూపంలో.. శాంతినికేతన్‌ను హైదరాబాద్‌కు తెచ్చిన కొండపల్లి శేషగిరిరావు





నేడు కొండపల్లి శేషగిరిరావు శత జయంతి

విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ 1933లో హైదరాబాద్ వచ్చారు. తాను 1901లో స్థాపించిన శాంతినికేతన్ (విశ్వభారతి) ఒడిదుడుకులలో ఉన్నది. నిర్వహణకు అవసరమైన నిధులు ఇప్పిస్తానని నిజాం కార్యనిర్వాహక మండలి సభ్యుడు నవాజ్ మెహదీ నవాబ్ జంగ్ హామీ ఇస్తూ ఆహ్వానించినందుకు హైదరాబాద్ వచ్చారు. నిజాం రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. ఆ సందర్భంగా ఇప్పటి బంజారాహిల్స్ ప్రాంతంలో జంగ్ అతిథి గృహంలో రవీంద్రుడు కొద్ది రోజులున్నారు. ఆ పరిసరాలకు ముగ్ధుడైన రవీంద్రుడుబీ ముందే వచ్చి ఉంటే ఇక్కడే శాంతినికేతన్ స్థాపించేవాడిని అని జంగ్‌తో అన్నారు. రవీంద్రుడు శాంతినికేతన్‌ను హైదరాబాద్‌లో స్థాపించలేకపోయారు కానీ, శాంతినికేతన్‌ను కొండపల్లి శేషగిరిరావు హైదరాబాద్‌కు తెచ్చారు తన చిత్రాల రూపంలో! కొండపల్లి హృదయమూ, వారు భావితరాల కోసం పదిలపరిచిన చిత్రాలు శాంతి నికేతనాలే!

'సరస రేఖా చిత్ర
సాహిత్యమును గూర్చిన
నీదు కుంచియకు
అభివాదమయ్యా,
అప్సరసల భువిని
అవతరింపగజేయు మాంత్రికా నీకు నమస్సులయ్యా..'

దాశరథి కృష్ణమాచార్య పద్య పాదాలతో కొండపల్లికి సుమాంజలి%౹%

పాత వరంగల్ జిల్లా, మానుకోట (మహబూబాద్) దగ్గరలోని పెనుగొండలో 1924, జనవరి 27న కొండపల్లి జన్మించారు. బొమ్మలు వేయ డం పుట్టుకతో వచ్చిన అభిరుచి. రామప్ప శిల్పాలు, పాకాల పరిసరాలు స్కెచెస్‌గా వేసేవారు. పెన్సిల్-పేపర్‌తో హైదరాబాద్ వచ్చారు. ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో పెయింటింగ్స్ నేర్చారు. రవీంద్రుడి మిత్రుడు మెహదీ నవాజ్‌జంగ్ కొండపల్లి చిత్రాలకు ముగ్ధుడై శాంతినికేతన్‌లో చేరేందుకు తోడ్పడ్డారు. ప్రపంచ నగరాల్లో నవ వధువుగా ప్రఖ్యాతిచెందిన హైదరాబాద్ కొండపల్లి శాంతినికేతన్ వెళ్లేప్పుడు ప్రశాంతంగా ఉన్నది. రైల్లో తిరిగి వచ్చే సందర్భంలో శ్రీవైష్ణవుడైన కొండపల్లికి రజాకార్ల దుష్కృత్యాలు 1948లో అనుభవంలోకి వచ్చా యి. ఒక సహ ప్రయాణికుడు 'ఎవరనుకున్నావు? నవాజ్‌జంగ్ స్నేహితుడు' అనడంతో ఆపద తప్పింది. స్వతహాగా గాంధేయవాది అయిన కొండపల్లిపై రావి నారాయణరెడ్డి, వట్టికోట, దాశరథి, కాళోజీ తదితరుల ప్రభావం పడింది. కొండపల్లి జల-తైల వర్ణాల్లో సామ్యవాద ఛాయలూ కనిపిస్తాయి. తాను చదివిన ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోనే అధ్యాపకులుగా పనిచేశారు. ఎందరో చిత్రకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్ఫూర్తినిచ్చిన కొండపల్లి తన చిత్రాల ద్వారా గాడ్స్ పెయింటర్ అనే ప్రశస్తి పొందారు. ఆంధ్ర దేశంలో చిత్రకళ-తెలంగాణలో చిత్రకళ, కళ-కల్పనా వైచిత్రి వంటి రచనలు చేశారు. జానపద చిత్రకళను పరిచయం చేస్తూ పరిశోధనాత్మక వ్యాసాలు రాశారు. తెలుపు-నలుపు చిత్రాలు, మ్యూరల్స్ ఎన్నింటినో చిత్రించారు. అసంఖ్యాక అవార్డులు పొందారు. ఎమరిటస్ మేడం ఫుకు అకినో, బిశ్వనాథ్ ముఖర్జీ, ఎ.ఎస్.రామన్, పీటర్ స్వీజ్, ఎన్.ఎస్.బింద్రే, అనితారాయ్ చౌదరి, వై.వి.శుక్ల, ఎ.పెరుమాళ్ వంటి ఎందరో ప్రముఖులు వీరిని అభిమానించేవారు. హైస్కూల్ విద్యార్థి దశలో నేను కొన్న తొలి పత్రిక ఆంధ్రపత్రిక వీక్లీ. లైబ్రరీలో (1969-70) ఆ పత్రికను చూశాను. ముఖచిత్రం పోతన. ఆ సుకవి అక్షరాలు చిత్రరూపం ధరిస్తే అవి కొండపల్లి శేషగిరిరావు బొమ్మలే! కొండపల్లితో తొలి పరిచయం 1994లో. అదీ చిత్రంగా జరిగింది. ఉదయం పొలిటికల్ బ్యూరో రిపోర్టర్‌గా 1992లో హైదరాబాద్ వచ్చాను. రాంనగర్ వాసినయ్యాను. మనింటి దగ్గరలోనే ఉంటారని మిత్రులు లక్ష్మణరావు జి.కృష్ణకు నన్ను పరిచయం చేస్తున్నారు. మాటల్లో మాటగా గుఱ్ఱం మల్లయ్య (1904-1984)కు బంధువు అని అన్నారు. అది రాశాడు, ఇది రాశాడు అని సోది చెబుతావేం? ఫలానా వారితో బంధుత్వం ఉన్నవాడు అనే ముక్క చెప్పకుండా! అన్నారు జి.కృష్ణ. వారిపై నేనొక వ్యాసం రాస్తాను, రేపు ఉదయం మీ ఇంటికి వస్తానన్నారు జి.కృష్ణ. మరుసటి ఉదయం నిద్ర లేవకముందే తలుపు తట్టారు. చేతిలో నోట్‌బుక్, పెన్ను! గుఱ్ఱం మల్లయ్య వాటర్ కలర్ పెయింటింగ్స్ వరదకు తడిచి శిథిలావస్థలో ఉన్నాయని చెప్పినపుడు కలవరం చెందారు. ప్రదర్శిద్దాం, నా వంతు చేయి వేస్తానన్నారు, సిగ్గనిపించింది. రెండేండ్ల తర్వాత పీఎఫ్ అడ్వాన్స్ లోన్ తీసుకొని పెయింటింగ్స్ ఫ్రేమ్ చేయించి కృష్ణకు చూపించాను. ఎవరిని పిలుద్దామని అడిగాను. ఇంకెవరు కొండపల్లి శేషగిరిరావునే అన్నారు. ఆ సందర్భంగా కొండపల్లి నివాసంలో శాంతినికేతన్ చూశాను. "స్వతహాగా గాంధేయవాది అయిన కొండపల్లిపై రావి నారాయణరెడ్డి, వట్టికోట, దాశరథి, కాళోజీ తదితరుల ప్రభావం పడింది. కొండపల్లి జల-తైల వర్ణాల్లో సామ్యవాద ఛాయలూ కనిపిస్తాయి. తాను చదివిన ఫైన్ ఆర్ట్స్ కళాశాలలోనే అధ్యాపకులుగా పనిచేశారు. ఎందరో చిత్రకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్ఫూర్తినిచ్చిన కొండపల్లి తన చిత్రాల ద్వారా గాడ్స్ పెయింటర్ అనే ప్రశస్తి పొందారు." బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 1994 ఆగస్టు 9న గుఱ్ఱం మల్లయ్య పెయింటింగ్స్ మూడు రోజుల ఎగ్జిబిషన్ ప్రారంభించారు కొండపల్లి. ఆ సమావేశంలో జి.కృష్ణ, రాంభట్ల కృష్ణమూర్తి, దరువూరి వీరయ్యలు కూడా ప్రసంగించారు. శాంతినికేతన్‌లో తనకు సీనియర్ అయిన గుఱ్ఱం మల్లయ్య, వారికి సీనియర్ అయిన మైసూర్ సంస్థాన చిత్రకారుడు వెంకటప్పయ్యల శైలి గురించి చెప్పారు. వారికి, తనకు విద్యార్థులుగా రెండు దశాబ్దాల తేడా ఉన్నదని, మా అందరికీ అవనీంద్ర నాథ్ టాగోర్-నందలాల్ బోస్‌లు అధ్యాపకులు కావడం సారూప్యత అని తెలిపారు. తొలితరం ఆధునిక తెలుగు చిత్రకారులకు స్వాతంత్ర్యానికి పూర్వం లభించిన గౌరవం ఆ తర్వాత కనుమరుగైందన్నారు. చలసాని ప్రసాదరావు, ఏలె లక్ష్మణ్, శ్రీధర్, వంటి చిత్రకారులు, శివాజీ, కిషోర్ తదితర జర్నలిస్టులు, జేఎన్‌టీయూ విద్యార్థులు పాల్గొన్న ఆ సభలో కొండపల్లి తన ముందుతరాల విశిష్టతను పరిచయం చేశారు. రుషులకు సెల్ఫ్ అప్రైజల్ ఉండదు కదా. ఇది కొండపల్లి శేషగిరిరావు శత జయంతి సందర్భం. చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు పెయింటింగ్స్ ప్రదర్శిస్తున్నారు. వారు మన కోసం పదిలపరచిన వ్యాసుడు-గణపతి, రాఘవుడు-గుహుడు, వరూధిని-ప్రవరాఖ్య, మురారి, శకుంతల, గోదాదేవి, అభినవ గుప్తుడు, రామప్ప శిల్పాల వంటి అసంఖ్యాక చిత్రాల్లో ఎంపిక చేసిన చిత్రాలు కొలువై ఉన్నాయి. కలువల కొలనులో కలువ కనుల సుందరి, పల్లెల రమణీయత, ప్రకృతి దృశ్యాలు, ముఖ్యంగా తెలంగాణ వైవిధ్య జీవితం ఆహ్లాదపరుస్తాయి.

## దాగని సత్యం



'దేవుని ఎదుట ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను. అబద్ధం చెప్పను' అని అందరూ సత్యమే చెబుతారనుకుంటే అంతకంటే వెర్రితనం ఉండదు. కానీ, వెనుకబడిన గ్రామాల్లో ప్రమాణం చేస్తే సత్యమే పలుకుతారన్న నమ్మకం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఇందులో ఎలాంటి శాస్త్రీయత ఉండదు. కాబట్టే కొంతమంది పెద్దలు తమ స్వార్థం కోసం ఇప్పటికీ ఆ ప్రజల నమ్మకాన్ని అనుకూలంగా మలుచుకుంటున్నారు. 'ముల్లును ముల్లుతోనే తీయాలి' అన్న 'శాస్త్రంగా' పెద్దల దుష్టబుద్ధిని నాటకీయంగా బయట పెట్టింది ఈ 'అ-సత్యం' నాటిక. తెరతీయగానే ఊళ్లో సత్తెమ్మ తల్లి ఎదుట, ఊరి పెద్దలు, ప్రజల ఎదుట.. 'బుచ్చమ్మ గారి చిన్నబ్బాయి దగ్గర, తొలకరి జల్లుల్లో లక్ష రూపాయల రొక్కం చేబదులు తీసుకున్న మాట నిజం. తర్వాత రెండు నెలలకే నేను ఆ సొమ్ము చిన్నబ్బాయికి తిరిగి ఇచ్చేసాను. ఇది సత్తెం. ఇది సత్తెం. ఇది సత్తెం' అని వెంకట్రావు అనే సామాన్య రైతు ప్రమాణం చేసి దీపం ఆర్పుతాడు. వెనువెంటనే పక్షవాతంతో మెలితిరిగిపోతూ కూలబడిపోతాడు. వెంకట్రావు అబద్ధం చెప్పాడు కనుకనే ఇలా అయిపోయాడని ఊరి జనమంతా అనుకుంటారు. కానీ, శివయ్య అనే పెద్ద మనిషికి వెంకట్రావు నిజాయతీ తెలుసు. కాబట్టి చిన్నబ్బాయే మోసం చేసి ఉంటాడని భావించాడు. చిన్నబ్బాయి అన్న పెద్దబ్బాయి భార్య గర్భవతి అవుతుంది. పెద్దబ్బాయి కాస్త అమాయకుడు. అతని భార్య మూగ. దీన్ని ఆసరాగా చేసుకొని యావదాస్తినీ చిన్నబ్బాయే అనుభవిస్తుంటాడు. ఇప్పుడు అన్నకు కొడుకు పుడితే, తన పెత్తనానికే ఆటంకం ఏర్పడుతుందని, ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందన్న బాధ పట్టుకుంటుంది. అమాయకురాలైన వదినపై లేనిపోని అభాండాలు వేస్తాడు చిన్నబ్బాయి. 'ఇంత పెద్ద వయసులో గర్భం దాల్చడమేంటి?' అని నానా పుకార్లు పుట్టిస్తాడు. ఈ దుష్ట పన్నాగంలో చిన్నబ్బాయికి ఊరి సర్పంచ్ మొదటి నుంచి సహకరిస్తుంటాడు. చిన్నబ్బాయి పుకార్లతోనే ఆపకుండా, ఓ అర్ధరాత్రి వేళ అన్నలేని సమయంలో ముసుగు వేసుకుని వచ్చి వదినపై పెట్రోలు పోసి నిర్దాక్షిణ్యంగా సజీవ దహనం చేస్తాడు. ఆమె హాహాకారాలు చేస్తూ మరణిస్తుంది. ఆ సమయంలో చిన్నబ్బాయి మొలలోని తాళాల గుత్తి అక్కడ పడిపోతుంది. ఆ కంగారులో ఆయన ఈ విషయాన్ని గుర్తించకుండానే పారిపోతాడు. అభాండాలు తట్టుకోలేక వదిన ఆత్మహత్యకు పాల్పడిందని చిన్నబ్బాయి ప్రచారం చేస్తాడు. భార్య మరణాన్ని తట్టుకోలేక ఊరు విడిచిపోవాలని నిర్ణయించుకుంటాడు పెద్దబ్బాయి. ఓ రోజు అర్ధరాత్రి శివయ్య ఇంటికి వచ్చి తన బాధనంతా చెప్పుకొని బావురుమంటాడు. 'ఆస్తి చాలా పాపిష్టిది మావా! అయిన వాళ్లను కూడా పొట్టన పెట్టుకుంటుంది. ఇవి నా పొలం కాగితాలు. నీ వద్దే ఉంచు. ఇవి మా ఇంటి బోషాణం పెట్టి తాళాలు. తీసుకో, మనం కలుసుకున్నట్టు ఎవరికీ తెలియకూడదు. రహస్యంగానే ఉండాలి. మళ్లీ తిరిగి వచ్చినప్పుడే ఇవి తీసుకుంటాను. అప్పటివరకు నా ఆస్తి నీదే' అంటూ భార్యను తలుచుకుంటూ ఏడుస్తూ ఎటో వెళ్లిపోతాడు పెద్దబ్బాయి. శివయ్యకు విషయం అంతా బోధపడింది. ఇక తను కథను నడిపిస్తాడు. పెద్దబ్బాయి పొలం కాగితాలు తన వద్ద తాకట్టుపెట్టి పాతిక లక్షలు అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బు తిరిగి ఇస్తే పొలం కాగితాలు ఇస్తానని చిన్నబ్బాయికి కబురు చేస్తాడు శివయ్య. చిన్నబ్బాయి కాగితాలు చూసి నిర్ఘాంతపోతాడు. తన అన్న అప్పు తీసుకున్నట్టు శివయ్య ఊరి జనం సమక్షంలో సత్తెమ్మ తల్లి వద్ద ప్రమాణం చేయాలని చిన్నబ్బాయి అడుగుతాడు. శివయ్య సరేనంటాడు. అన్నట్టే ప్రమాణం చేసి డబ్బు తీసుకుంటాడు. అప్పుడు తాళాల గుత్తి కూడా చిన్నబ్బాయికి ఇస్తాడు. తన దుర్మార్గ రహస్యం బయటపడటంతో చిన్నబ్బాయికి ఆందోళనతో పక్షవాతం వచ్చి కాలు చేయి పడిపోతుంది. ఆయన ఇచ్చిన పాతిక లక్షల సొమ్మును తను వాడుకోకుండా ఇంటి పక్కనే ఉండే ఓ కూలీకి ఇస్తాడు. ఆ కూలీ పసిబిడ్డ దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స కోసం ఉచితంగా ఇస్తాడు. 'పెద్దబ్బాయి మూగ భార్య కడుపులో కాలిపోయిన పసిగుడ్డు, ఈ పసివాడి నవ్వులో జీవం పోసుకోవాలి' అంటుండగానే తెరపడుతుంది. 'సాటి ప్రాణులకు ఏది మంచిదో అదే సత్యం' అన్న సందేశంతో నాటిక ముగుస్తుంది. అజో %-% విభో %-% కందాళం వారు, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్తంగా ఇటీవల విజయవాడలో నిర్వహించిన 2025 కథా నాటికల పోటీలో ఈ నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. నాటిక ఆద్యంతం ఉద్విగ్నభరితంగా సాగడానికి సంగీతం ప్రాణంగా నిలిచింది. ఉత్తమ ప్రదర్శనతోపాటు ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ సంగీతం బహుమతులను కూడా ఈ నాటిక గెలుచుకున్నది.

## ములుగు జిల్లా స్వేరోస్ నెట్వర్క్ నూతన కమిటీ



**ములుగు జిల్లా ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్** : ములుగు జిల్లా స్వేరోస్ నెట్వర్క్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఈ రోజు సుప్రీం స్వేరో డాక్టర్. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్, ఫెరో చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గన్న, స్వేరో రాష్ట్ర చాతర్ల సదానందం, స్వేరో రాష్ట్ర అధ్యక్షులు వీరన్న స్వేరో రాష్ట్ర కోకన్వీనర్ గడప రాజు ను స్వేరో నెట్వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమ్మఒడి సుభద్ర శ్యామల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ ని సూర్యాపేటలో కలవడం జరిగింది.తదినంతరం సుప్రీం స్వేరో డాక్టర్. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ జిల్లా కమిటీ సమావేశం జరుపుతూ, ప్రతినెలా స్వేరో జిల్లా కమిటీ సమావేశం రివ్యూ మీటింగ్ పెట్టుకుని స్వేరో నెట్వర్క్ స్వేరో ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ములుగు జిల్లాలో స్వేరోస్ నెట్వర్క్ నీ గ్రామ గ్రామనా బలోపేతం చేయాలనీ కోరారు. అనంతరం నూతన ఎన్నికైన ములుగు జిల్లా స్వేరో నెట్వర్క్ స్వేరోస్ లోనే మొదటి మహిళా జిల్లా అధ్యక్షురాలు కొనియాడుతూ అధ్యక్షురాలు విరబోయిన విజయలక్ష్మి ని శాలువతో సన్మానించి, నూతన స్వేరో నెట్వర్క్ కమిటీ బృందానికి సుప్రీం స్వేరో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా స్వేరోస్ నెట్వర్క్ ఉపాధ్యక్షులు %వీణ% పాషా, మహిళ ఉపాధ్యక్షురాలు పోరిక రజిత, ప్రధాన కార్యదర్శి ఎంపెల్లి రాజు, కోశాధికారి %వీణ% యూసుఫ్, అధికార ప్రతినిధి డాంగి సురేందర్ నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కావిరి రజినీకాంత్, సహాయ కార్యదర్శులు నేరెళ్ల శ్రీకాంత్, అన్నారపు కిషన్, స్వేరో ఈసీ మెంబెర్స్ జన్ను దేవేందర్, గాజుల అఖిల్, మాట్టేవాడ రాజు,గడ్డమీది అశోక్, ములుగు నియోజకవర్గ ఇంచార్జి మందపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారాలకు అంతు లేదా?


## (విశ్లేషణ)

పుణెలో అత్యంత రద్దీగా ఉండే బస్‌స్టేషన్‌లోనే ఒక బస్సులో 26 ఏళ్ల యువతిపై నేరచరితుడైన ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలను రగిలించింది. అత్యాచారం జరిగిన ప్రాంతానికి 100 మీటర్ల దూరంలోనే పోలీస్‌స్టేషన్ ఉండటం గమనార్హం. ఈ సంఘటన జరిగిన 75 గంటల్లో పోలీసులు నిందితుడిని పట్టుకోగలిగారు. జాతీయ మహిళా కమిషన్ కూడా ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించింది. దేశంలో మహిళలపై జరిగే నేరాల్లో అత్యాచారం నాల్గవ స్థానంలో ఉంది. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం సంఘటన దేశం మొత్తమ్మీద ఎంత సంచలనం కలిగించిందో తెలిసిందే. ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం లక్ష జనాభాలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతంగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో 2021 వార్షిక నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 31,677 అత్యాచార కేసులు నమోదయ్యాయి. లేదా రోజుకు సగటున 86 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రాల వారీగా చూస్తే రాజస్థాన్‌లో అత్యధికంగా అత్యాచార కేసులు నమోదయ్యాయి. తరువాత స్థానాల్లో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. మెట్రో పాలిటన్ నగరాల్లో దేశరాజధాని ఢిల్లీలో 2021లో 1226 కేసులు నమోదయ్యాయి. జైపూర్‌లో అత్యధిక అత్యాచార రేటు (1,00,000 జనాభాకు 34) ఉంది. మెట్రో పాలిటన్ నగరాల్లో కోల్‌కతాలో అతి తక్కువ అత్యాచార కేసులు నమోదయ్యాయి. అతి తక్కువ అత్యాచార రేటు ఉంది. దేశంలో అత్యధిక లైంగిక హింస కేసులు ఢిల్లీలోనే జరిగాయని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఒకరు పేర్కొనడం గమనార్హం. 2022 లో ఢిల్లీలో మహిళలపై 14,247 కేసులు నమోదయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, లైంగిక వేధింపులు లేదా గృహ హింసకు సంబంధించి కేసు నమోదు చేయించడానికి మహిళలు మగ బంధువు తోడు లేకుండా పోలీస్‌స్టేషన్‌కు కూడా రావడంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలపై అత్యాచారాలు సాగుతున్నా కేసులు సరిగ్గా నమోదు కావడం లేదని పోలీస్ అధికారి ఒకరు అభిప్రాయపడ్డారు. దేశంలో మహిళల నేరాల సంఖ్య కొవిడ్ కాలం 2020లో తక్కువగా నమోదయ్యాయి. 2019లో 4.05 లక్షల కేసులు నమోదు కాగా, వాటి సంఖ్య 2020లో 3.05 లక్షలు మాత్రమే నమోదు కావడం గమనార్హం. దేశంలోని రాష్ట్రాల్లో అసోంలో ఏడాది క్రితం పరిశీలిస్తే అక్కడ బిజెపి అధికారంలోకి వచ్చిన మొదట్లో ఏడాదికి 3 వేల చొప్పున అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఆ రాష్ట్రంలో 201621 మధ్య కాలంలో ఏటా సుమారు 3 వేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. 2017 లో 3544 కేసులు, 2018లో 9296, 2019లో అత్యధికంగా 3946 కేసులు నమోదయ్యాయి. 200124 మధ్యకాలంలో మొత్తం 40 వేల రేప్ కేసులు నమోదయ్యాయి. కొవిడ్ మహమ్మారి ప్రాణభయంతో పెరిగిన భౌతిక దూరం మహిళలను కొంతవరకు రక్షించిందని అనుకోవాలి. కొవిడ్ బాగా తగ్గుముఖం పట్టిన తరువాత 2021లో మళ్లీ మహిళలపై నేరాలు పెరిగాయి. 2020 లో ఇవి 8.3% వరకు తగ్గగా, 2021లో 15.3 శాతానికి పెరిగాయి. మహిళలపై నేరాల పెరుగుదలలో ఎక్కువగా గృహహింస కేసులే అత్యధికంగా కనిపిస్తున్నాయి. పురుషాధిక్యత బుసకొట్టడం వల్లనే ఇలా జరుగుతోంది. మహిళల్లో ఇప్పటికీ సరిగ్గా చదువుకోని వారు ఉన్నారు. అలాగే సంప్రదాయ చెరలో బందీలవుతున్నవారు ఉన్నారు. దీనికితోడు ఆర్థికంగా స్వతంత్రత లేనివారు ఎక్కువే. సంప్రదాయాల పేరిట, ఆచారాల పేరిట, తమపై సాగుతున్న అణచివేతను ఎదిరించాలనే సాహసం కూడా మహిళలకు శాపంగా మారుతోంది. ఆధునిక భారత రాజ్యాంగం ఆమెకు ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వాలు అక్కరకు రాకుండాపోతున్నాయి. ఈమేరకు రూపొందించిన చట్టాలు, మహిళా పోలీస్ స్టేషన్లు, హెల్ప్‌లైన్లు పేరుకే ఉంటున్నాయి తప్ప మహిళలకు తగినంతగా రక్షణ కల్పించలేకుంటున్నాయి. భర్తలు, అత్తమామ లు, బంధువులు, ఎంత రాసిరంపానపెడుతున్నా సహనశీలి మహిళ భరిస్తోందే తప్ప ఎదిరించడానికి ముందుకు రావడం లేదు. ఈ విధమైన గృహ హింస కేసులు వెలుగులోకి అంతగా రావడం లేదు. ఈ కేసులు 2019లో 30.9 శాతంగా ఉండగా, 2020లో 30% వరకే నమోదయ్యాయి. 2021లో 31.8% నమోదయ్యాయి. మహిళ తన సమభాగస్వామిగా పరిగణించే సంస్కారం పురుషుల్లో ఇంకా అలవడడం లేదు. మహిళలపై గృహహింస తరువాత స్థానాన్ని అత్యాచార యత్నంలో దాడులకు దిగడం, అత్యాచారాలు, కిడ్నాప్‌లు ఆక్రమించుకుంటున్నాయి. ఆరేళ్లలోపు బాలికలపై అత్యాచార సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి. పిల్లలపై నేరాలు 2021లో 16% పెరిగాయి. మరోవైపు కిడ్నాప్, అపహరణ కేసుల్లో 18 సంవత్సరాలు నిండిన వారు ఎక్కువగా ఉన్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఇప్పటివరకు 1525 కేసులు నమోదు కాగా, 1251 మంది 18 ఏళ్లలోపు వయసు ఉన్నవారే కిడ్నాప్‌కు గురవుతున్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో 82% మైనర్లు బాధితులుగా ఉంటున్నారు. 2023లో 1877 కేసులు నమోదు కాగా, 2024లో 2257 కేసులు నమోవత్సరం దయ్యాయి. హ్యూమన్ రైట్స్ వాచ్ అధ్యయనం ప్రకారం దేశంలో ప్రతి సం7200 మంది మైనర్లు 1,00,000 మంది మైనర్లలో 1.6 మంది అత్యాచారానికి గురవుతున్నారని అంచనాగా తేలింది. వీరిలో దాడులను నివేదించే బాధితులు పోలీసుల నుంచి దుర్వినియోగం, అవమానాలకు గురవుతున్నామని ఆరోపించారు. దేశంలో మైనర్ బాలికలను వ్యభిచారంలోకి దించే సంఘటనలు కూడా చాటుమాటుగా సాగుతున్నాయి. ఈ కారణంగా బాధితులైన వారు జీవితాంతం అత్యాచార బాధలను అనుభవిస్తున్నారు. ఎన్ని చట్టాలున్నా మితిమీరిపోతున్న అత్యాచారాలకు అడ్డుకట్ట ఎలా అన్న ప్రశ్న అందర్నీ ఆందోళన కలిగిస్తోంది.

# బాబు పవన్ రంగంలోకి దిగాల్సిందే !



కేంద్ర ప్రభుత్వం డీ లిమిటేషన్ కింద 2026 నాటికి దేశంలోని 543 లోక్ సభ స్థానాలను పునర్ విభజించబోతోంది. దీని వల్ల లాభం ఎవరికి అంటే ఉత్తరాది రాష్ట్రాలకూ అలా బీజేపీకే అని అంటున్నారు. ఎందుకు ఈ విధంగా అన్నది చూస్తే కనుక డీలిమిటేషన్ ని జనాభా ప్రాతిపదికన చేస్తూండడమే దీనికి కారణం. ఈ ప్రాతిపదికన ఎక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలలో పెద్ద ఎత్తున లోక్ సభ సీట్లు పెరుగుతాయి. అవి అలా ఇలా కాదు, ఒకేసారి పదుల సంఖ్యలో పెరుగుతాయి. అదే దక్షిణాదికి వచ్చేసరికి రెండు మూడు తప్ప సీట్లు పెరిగేది లేదు. మరి ఇలాగైతే జాతీయ రాజకీయాల్లో దక్షిణ భారత దేశం పాత్ర మరింత నామమాత్రం అవుతుందని మేధావులు ప్రజాస్వామ్య ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దేశంలో 1970 దశకం నాటికి జనాభా పెరుగుదల ఒక పెద్ద సామాజిక సమస్యగా ఉంది. దాంతో జనాభా నియంత్రణ అమలు చేయాలని దేశం కోరింది. దానికి దక్షిణాది రాష్ట్రాలు బాగా స్పందించి వీలైనంత వరకూ కట్టడి చేశాయి. అదే సమయంలో ఉత్తరాది రాష్ట్రాలు ఈ విషయంలో వెనకబడ్డాయి. దాని వల్ల ఆయా రాష్ట్రాలలో జనాభా ఇంతకు ఇంత పెరిగిపోయింది. కానీ దక్షిణాదిన జనాభా గత కొన్ని దశాబ్దాలుగా చూస్తే కనుక చాలా తక్కువగానే ఉంది. ఈ క్రమంలో డీ లిమిటేషన్ ని జనాభా ప్రాతిపదికన చేయాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల దక్షిణాది రాష్ట్రాలు రగులుతున్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్ అయితే ఇది అన్యాయం అని అన్నారు. దీని మీద పోరాడుతామని చెప్పారు. మొత్తం సౌత్ ఇండియా ప్రాంతం అంతా ఒక్కటి కావాలని ఆయన పిలుపు ఇచ్చారు. అదే సమయంలో తెలంగాణాలోని కాంగ్రెస్ కూడా అలాగే రియాక్ట్ అవుతోంది. ఇవన్నీ పక్కన పెడితే డీ లిమిటేషన్ వల్ల దేశంలో ఎక్కడెక్కడ సీట్లు ఎంతెంత పెరుగుతాయన్నది ఒక్కసారి చూస్తే కనుక సౌత్ స్టేట్స్ కి మతి పోయేలా ఆ నంబర్ ఉందని అంటున్నారు. ఉత్తరాదిన యూపీ బీహార్ లలో పెద్ద ఎత్తున సీట్లు లోక్ సభకు పెరుగుతాయని అంటున్నారు. యూపీలో ఇపుడు 89 లోక్ సభ సీట్లు ఉన్నాయి. ఈ రోజుకీ దేశంలో అతి పెద్ద ఎంపీలు ఉన్న స్టేట్ అది డీ లిమిటేషన్ తరువాత కూడా ఆ స్థానాన్ని యూపీ నిలబెట్టుకోవడమే కాదు మరింతగా సీట్లు పెంచుకుని దేశమంతా తన మీద ఆధారపడేలా చేసుకుంటుంది అని అంటున్నారు. యూపీలో ఏకంగా 120 దాకా ఎంపీ



సీట్లు పెరుగుతాయని అంటున్నారు అంటే యాభై శాతం మేర పెరుగుదల అన్న మాట. అదే విధంగా బీహార్ లో చూస్తే ప్రస్తుతం 40 లోక్ సభ సీట్లు ఉంటే అవి 70 దాకా పెరుగుతాయని అంటున్నారు. ఇది 60 శాతం మేర పెరుగుదల అన్న మాట. మధ్యప్రదేశ్ లో ప్రస్తుతం 29 సీట్లు ఉంటే అవి 47కి పెరుగుతాయని అంటున్నారు. ఇవి కూడా యాభై శాతానికి కంటే ఎక్కువే అని అంటున్నారు. మహారాష్ట్రలో 48 నుంచి 68కి సీట్లు పెరుగుతాయని చెబుతున్నారు. అంటే 50 శాతం కంటే ఎక్కువ ఇక్కడ కూడా పెరుగుతున్నట్లుగా లెక్క వేస్తున్నారు. రాజస్థాన్ లో 25 నుంచి 44 కి పెరుగుతున్నాయి. ఇక్కడ కూడా అరవై అయిదు శాతం దాకా సీట్లు పెరుగుతున్నాయని అంటున్నారు. ఇక కర్ణాటకలో తీసుకుంటే 28 నుంచి 36కి మాత్రేమే ఈ పెరుగుదల ఉంటుంది. అంటీఅ కేవలం 20 శాతం మాత్రమ పెరుగుదల అన్న మాట. ఇక తమిళనాడులో 39 సీట్లు ఉంటే జస్ట్ రెండు మాత్రమే పెరిగి 41గా ఉంటాయన్న మాట. తెలంగాణాలో ఇపుడు 17 సీట్లు ఉంటే మూడు పెరిగి అవి 20కి వస్తాయని అంటున్నారు. ఏపీలో 25 ఉంటే అక్కడ కూడా 3 పెరిగి 28కి పెరుగుతాయని చెబుతున్నారు. ఈ విధంగా చూస్తే కనుక దారుణంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా ప్రాతిపదికన చేసే డీ లిమిటేషన్ తో నష్టపోతున్నాయని అంటున్నారు. దీని మీద ఎన్డీయే కూటమి మిత్రులు అయిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఇపుడు గట్టిగా నిలిచి ప్రశ్నించకపోతే మాత్రం మరో యాభై ఏళ్ళ పాటు ఈ రాష్ట్రాలలో సీట్లు మళ్ళీ పెరిగేది ఉండదు. అలా ఒక కీలకమైన తరం నష్టపోతుందని అంటున్నారు.

# ఒప్పందం చేసుకో..లేకపోతే గెటవుట్

- స్పష్టం చేసిన ట్రంప్
- అర్ధంతరంగా బయటకు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ
- కీవ్కు బాసటగా యూరప్ నేతలు



వాషింగ్టన్: రష్యాతో యుద్ధానికి తెర దించి, శాంతి ఒప్పందం కుదుర్చుకోవడానికి వైట్హౌస్కు వచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఎలాంటి ఒప్పందం లేకుండానే వైట్హౌస్ను అర్ధంతరంగా వీడాల్సి వచ్చింది. వైట్హౌస్లోని ఓవల్ ఆఫీస్లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్తో జెలెన్స్కీ భేటీ అయ్యారు. అయితే ఈ సందర్భంగా ఇరువురు నేతల మధ్య వాడీవేడిగా సాగుతున్న చర్చలు ఒక్కసారిగా తీవ్ర రూపాన్ని సంతరించుకున్నాయి. ఇరువురు నేతల మధ్య వాగ్వివాదం, ఘర్షణ చోటు చేసుకుంది. 'రష్యాతో ఒప్పందం కుదుర్చుకోండి లేదా ఇక్కడ నుంచి బయటకు వెళ్ళండి' అని ట్రంప్ గట్టిగా స్పష్టం చేశారు. ఈ దశలో జెలెన్స్కీ చాలా అగౌరవంగా ప్రవర్తిస్తున్నారంటూ ఉపాధ్యక్షుడు జెడి. వాన్స్ కూడా తీవ్రంగా వ్యాఖ్యలు చేశారు. పైగా ఈ ఘర్షణ అంతా కూడా అమెరికా మీడియా ముందు జరుగుతోందని అన్నారు. రష్యాతో ఒప్పందం కుదుర్చుకునే విషయంలో ఉక్రెయిన్ కొన్ని సద్దుబాట్లు చేసుకోవాల్సిన అవసరం వుందని ట్రంప్ పేర్కొన్నారు. దాంతో ఇరువురు నేతల మధ్య అసాధారణ రీతిలో ఘర్షణ మొదలైంది. 'సద్దుబాట్లు లేకుండా మీరు ఏ ఒప్పందాలు కుదుర్చుకోలేరు. అందువల్ల తప్పనిసరిగా మీరు కొన్ని చోట్ల వాటికి అంగీకరించాల్సిందే.' అని ట్రంప్ స్పష్టం చేశారు. 'కిల్లర్' అని పిలిచిన నేతతో రాజీ పడాల్సిన అవసరంపై జెలెన్స్కీ ప్రశ్నించడంతో ఘర్షణ మొదలైంది. 'మీరు కృతజ్ఞతతో వ్యవహరించాల్సి వుంది. అయినా మేం ఏం చేయాలో, ఎలా వుండాలో మీరు చెప్పే పరిస్థితిలో లేరు.' అని ట్రంప్, జెలెన్స్కీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఒక్కసారిగా తలెత్తిన ఈ అనూహ్య పరిస్థితులకు క్షమాపణలు చెప్పడానికి జెలెన్స్కీ తిరస్కరించారు. బహిరంగంగా జరిగిన ఈ ఘర్షణకు తాను విచారిస్తున్నానని, అయితే ట్రంప్, తమవైపు మాట్లాడాలని కోరుకుంటున్నామని చెప్పారు. అమెరికాతో బలమైన సంబంధాలు కోరుకుంటున్నామని చెప్పారు. ఇప్పటివరకు ఉక్రెయిన్ అందించిన సాయానికి అమెరికాకు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో వుంటామని ఆయన పేర్కొన్నారను. వైట్హౌస్ నుంచి బయటకు వచ్చేసిన తర్వాత మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్స్కీ మాట్లాడారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం యురోపియన్ నేతల సదస్సు జరగనుండగా, శనవారం బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్తో జెలెన్స్కీ భేటీ కానున్నారు. ప్రస్తుత పరిణామాల అనంతరం పశ్చిమ దేశాలు, యూరప్వ్యాప్తంగా నేతలు జెలెన్స్కీకి మద్దతు తెలిపారు. జెలెన్స్కీ ఎన్నటికీ ఒంటరి కాబోరని యురోపియన్ యూనియన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ స్పష్టం చేశారు. 'ధైర్యంగా నిర్భయంగా వుండండి' అంటూ ఇయు కమిషన్, యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు సంయుక్త ప్రకటన చేశారు. ఉక్రెయిన్లో శాశ్వత శాంతిస్థాపన కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జెలెన్స్కీ అమెరికా పర్యటన పూర్తిగా విఫలమైందని రష్యా వ్యాఖ్యానించింది. ఇది పూర్తిగా రాజకీయ, దౌత్య వైఫల్యమేనని రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మరియా జకిరోవా వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్లో రష్యా లక్ష్యాలు మారలేదని చెప్పారు.

# 'మండే' ఆంధ్రా.. బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ.. జాగ్రత్తలు అవసరం



రాష్ట్రంలో ఎండలు ముదురుతున్నాయి. ఫిబ్రవరి నెలలోనే వేసవి కాలం ఎంట్రీ ఇచ్చిందా అన్నంతగా గత వారం 24న (ఫిబ్రవరి) నంద్యాల జిల్లా బండిఆత్మకూరులో 38.6ళీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ వేసవిలో సూర్యుడు మార్చి నెల నుంచే సుర్రుమనిపించనున్నాడు. ఏప్రిల్, మే లో సూర్యుడు మరింత మండనున్నాడు. భానుడు భగభగా మండిపోతున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే.. చెమటలు కక్కిస్తున్నాడు. బయట అడుగు పెట్టేందుకు జనం భయపడుతున్నారు.

మార్చి, ఏప్రిల్, మేలో తీవ్రతరం..

ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలతోపాటు మార్చి నుంచే ఎండల తీవ్రత క్రమేపీ పెరగనుందని, దీంతోపాటు వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ శుక్రవారం విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొందని విపత్తుల సంస్థ ఎండి కూర్మనాథ్ తెలిపారు. మార్చి నుంచి మే నెల వరకు చూసుకుంటే శ్రీసత్యసాయి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు తెలిపారు. తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మార్చిలో ఉత్తరాంధ్రలో ఎండ ప్రభావం ఎక్కవగా ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

ప్రాణ నష్టం జరగకుండా చర్యలు..

విపత్తుల నిర్వహణ సంస్థ తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు ఎండతీవ్రతపై ముందస్తుగా హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. జిల్లాయంత్రాంగం సమన్వయ చర్యలతో ప్రాణనష్టాన్ని తగ్గించగలుగుతుందన్నారు. ఎండ తీవ్రత అంచనాల నేపథ్యంలో జిల్లా అధికారులు దృష్టి సారించాలని ఇప్పటికే సూచనలు జారీ చేశామన్నారు. విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ ఏమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి ఎప్పటికప్పుడు అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై పర్యవేక్షిస్తామన్నారు.

జిల్లా యంత్రాంగానికి రెండు రోజుల ముందుగానే ఉష్ణోగ్రత వివరాలు, వడగాల్పులు, ఎండ తీవ్రతపై సూచనలు జారీచేయనున్నట్లు చెప్పారు. రియల్ టైమ్ లో ఎండ ప్రభావం చూపే మండల అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయనున్నట్లు తెలిపారు. ఎండల సమాచారం కోసం 24 గంటలు అందుబాటులో ఉండే విపత్తుల సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. ప్రజల ఫోన్లకు విపత్తుల సంస్థ నుంచి వడగాల్పుల హెచ్చరిక సందేశాలు వచ్చినప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎండలతో పాటు క్యుములోనింబస్ మేఘాల వలన ఆకస్మికంగా భారీవర్షాలు. పిడుగులు పడనున్నందున చెట్ల క్రింద ఉండకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎండ ప్రభావానికి గురికాకుండా వేసవి జాగ్రత్తలు..

వేసవి కాలం ఎండ తీవ్రతకు గురికాకుండా దినసరి కూలీలు ఉదయంపూటనే పనులు పూర్తిచేసుకొని మధ్యాహ్నం నీడలో ఉండేలా చూసుకోవాలన్నారు. ఇక నుంచి మధ్యాహ్నం పూట బయటికి వెళ్లాలంటే తప్పకుండా గొడుగులు వెంట తీసుకెళ్లాలన్నారు. తెలుపు రంగు, పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం, కర్చీఫ్ కట్టుకోవడం , టోపి పెట్టుకోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలన్నారు.

గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు వీలైనంత వరకు ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. డీహైడ్రేట్ కాకుండా ఉండటానికి ORS (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్), ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు మొదలైనవి త్రాగాలి. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ సూచించారు.

# ఆడవాళ్లకే ఎక్కువగా చలి తీవ్రత



చలి తీవ్రత ఏమాత్రం తగ్గడంలేదు. ఉదయం తొమ్మిది దాటుతున్నా.. గజగజా వణకడం మాత్రం తప్పడంలేదు. అయితే, చలిలో ఆడవాళ్లే ఎక్కువగా వణుకుతుండటం ఎప్పుడైనా గమనించారా? 'అది నిజమే!' అని వైద్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. పురుషులతో పోలిస్తే, మహిళలే ఎక్కువగా చలి బారినపడతారట. ఇందుకు కారణాలు అనేకం. అందులో మొదటిది.. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత. నెలసరి కారణంగా శరీరంలో.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇవి, శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, మహిళల్లో జీవక్రియ రేటు తక్కువగా ఉండటం కూడా మరో కారణం. దీనివల్ల శరీరంలో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. ఉష్ణోగ్రత తగ్గడం వల్ల వారికి మరింత చలిగా అనిపిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువ మొత్తంలో పేరుకుపోయే కొవ్వు.. అంతర్గత వేడిని ప్రసరింపజేసే రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఫలితంగా, మహిళలు మరింత చలిని అనుభవిస్తారని నిపుణులు చెబుతున్నారు.

# ఇలాంటి ఆహారాలు మీ కిడ్నీలను దెబ్బతీస్తాయి.. వెంటనే వాటికి గుడ్ బై చెప్పండి



కిడ్నీ మన శరీరానికి అవసరమైన అవయవాలలో ఒకటి. ఇది శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలోని ఈ ముఖ్యమైన భాగాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ఈ 5 ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి అనారోగ్యకర ఆహారాల గురించి తెలుసుకుందాం. మీరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురైనట్లయితే పాల ఉత్పత్తులకు అంటే చీజ్, క్రీమ్, వెన్న వంటి పూర్తి కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దీంతో కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అలాగే, మీరు టమోటాలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది మూత్రపిండాలకు హానికరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటానికి, టమాటాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ప్యాక్డ్ ఫుడ్స్ అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి ఆహారాన్ని తాజాగా ఉంచడానికి, అధిక సోడియం ఉపయోగిస్తారు. ఇది రక్తపోటును పెంచుతుంది. మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే, నారింజ కూడా. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మూత్రపిండాలకు హానికరం. మీరు మీ ఆహారంలో నారింజను కూడా చేర్చుకుంటే, ఈరోజే దానికి వీడ్కోలు చెప్పండి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి రెడ్ మీట్ చాలా హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీకి ఎక్కువ నష్టం వాటిల్లుతుంది.

# బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే షాకవుతారు



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

**హార్ట్ ఎటాక్ రాదు..**

బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**అధిక బరువు తగ్గుతారు..**

బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

**కంటి చూపు మెరుగు పడుతుంది..**

బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రాజ్యాంగంలో సైన్స్ స్ఫూర్తి



'ఎవరో చెప్పారని, లేదా సంప్రదాయమని, లేదా నీకు నీవే ఊహించుకొని దేనినీ నమ్మొద్దు! చెప్పిన గురువు మీద గౌరవంతో విన్నదంతా నమ్మొద్దు! నీకు నువ్వే పరీక్షించి, విశ్లేషించుకుని అది మంచిదని, సమాజానికి మేలు చేస్తుందని బోధపడిన తర్వాతే దాన్ని స్వీకరించు, దాన్ని నీ పథంగా అందుకో !' అని రెండున్నర వేల సంవత్సరాల క్రితం బుద్ధుడు చెప్పాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా పరిగణించి ముందుకెళ్లాలో తెలియజెప్పడానికి ఈ మార్గాన్ని ఆయన సూచించాడు. దీనినే ప్రపంచవ్యాప్తంగా 'సైంటిఫిక్ టెంపర్' అనే భావనకు సమగ్రమైన నిర్వచనంగా పరిగణిస్తున్నారు. 'సైంటిఫిక్ టెంపర్' అనే మాటను తొలుత వాడింది సిద్ధాంతకర్త కాదు, భాషావేత్త అసలే కాదు. జవహర్‌లాల్ నెహ్రూ 1946లో తన పుస్తకం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఈ మాటను మొదటిసారి ఉపయోగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ భావన మరింత గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించింది. 1958లో సైన్స్ పాలసీ వచ్చినప్పటి నుంచి ఈ మాటను విరివిగా వాడటంతోపాటు సైన్స్- సమాజం మధ్యనున్న సంబంధ బాంధవ్యాలను బలోపేతం చేయడానికి కృషి పెరిగింది. 'సైన్స్ టెంపర్' అనే మాటను తెలుగులో 'సైన్స్ అభినివేశం' లేదా 'శాస్త్రీయ అభినివేశం' అని అనువాదం చేసుకోవచ్చు. ప్రశ్నించడం, పరిశీలించడం, పరీక్షించడం, ప్రతిపాదించడం, విశ్లేషించడం, సమాజానికి అనువర్తింప చేయడం, ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించడం వంటివి ఈ కోవలోకి వస్తాయి. ప్రపంచంలో భారతదేశమే తొలిసారి తన రాజ్యాంగంలో ఈ 'సైంటిఫిక్ టెంపర్' గురించి పేర్కొన్నది. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నియమాలని విధిగా గౌరవిస్తూ జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలని మొదలయ్యే ప్రాథమిక విధులు పౌరులకు ఉంటాయని ఆర్టికల్ 51 (ఏ) హెచ్ చెప్తుంది. ఇందులో ఎనిమిదవది అయిన హెచ్.. '%ఱశీ ఎవజవశ్రీశీజు ్ట్రవ ంఎఱవఅ్‌ఱటఱఎ్ వవఎ- జూవతీ, ఘబఎఎఅఱంఎ ఖఅ ంజూఱతీ్ శీట ఱఅనబఱతీఎ ఖఅ తీవటశీతీఎ%' అని వివరిస్తున్నది. ఈ మాటలను జాగ్రత్తగా గమనిస్తే సైంటిఫిక్ టెంపర్‌తో పాటు మానవత, జిజ్ఞాస, సంస్కరణ అనే భావనలు కూడా కనబడతాయి. ఈ నాలుగింటిని కలగలిపి మన దృష్టి పథాన్ని రూపొందించుకోవాల్సింది ఉంటుంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఈ 'హెచ్' అధికరణం వచ్చి అంతర్భాగమైంది. మరి భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంత ఖర్చు పెడుతున్నదనే సందేహం రాకమానదు. జీడీపీలో 0.66 శాతమే భారతదేశం ఇం దుకు కేటాయించింది. నిజానికి ఒక శాతం చేస్తున్నట్టు రెండు దశాబ్దాలు గా మనం వింటున్నాం, కానీ వాస్తవరూపం ధరించలేదు. తమ తలసరి ఆదాయంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3.07, చైనా 2.4, దక్షిణ కొరి యా 4.5 శాతం చొప్పున ఖర్చు పెడుతున్నాయి. కనుకనే, ఆ మేరకు ఫలితాలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి పరిశోధనలు చేయ డం వల్లే పారిశ్రామికంగా ఆ దేశాలు లాభదాయకమైన స్థానంలో ఉండగలుగుతున్నాయి. ఉత్తమమైన మానవ వనరులున్న మన దేశం కనీసం ఒక శాతం ఖర్చు పెట్టగలిగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

# పౌరసత్వం కోసం ప్రసవాలు




పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి స్థానికంగా పిల్లలు పుడితే తమ దేశం పౌరసత్వం ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ విధానం ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానున్నది. అంటే ఫిబ్రవరి 19 వరకు పుట్టే పిల్లలకు మాత్రమే పుట్టుకతో అమెరికా పౌరసత్వం వస్తుంది. అందుకే 'అమ్మ' ఆత్మ ఆతృతపడుతున్నది. 7, 8 నెలల గర్భిణులుగా ఉన్న తల్లులు ముందస్తు ప్రసవాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా, భారత జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాలోని భారతీయ మహిళలు 2 రోజులుగా ప్రసూతి దవాఖానలకు పోటెత్తుతున్నారు. 7 నెలలు నిండని గర్భిణులు కూడా ప్రసవాలకు ప్లాన్ చేస్తున్నట్టు అమెరికాలోని భారతీయ వైద్యులు ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. అమెరికాలో హెచ్-1బీ, ఎల్-1 తాత్కాలిక వీసాలపై లక్షల మంది జీవిస్తున్నారు. వీళ్లంతా అమెరికాలో శాశ్వత పౌరసత్వం కోసం ఇచ్చే గ్రీన్‌కార్డు కోసం నిరీక్షిస్తున్నారు. 'తాము ఆరేండ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నామని, ఇదొక్కటే తమకు స్థిరత్వాన్ని ఇవ్వగలదు' అని ప్రియా అనే ఓ గర్భిణీ చెప్తున్నది. తమ బిడ్డ అమెరికాలో పుడితే జన్మతః పౌరసత్వం వస్తుందని ఎదురు చూశామని, ట్రంప్ నిర్ణయంతో భయాందోళనకు గురైనట్టు ఆమె తెలిపారు. 'చాలా త్యాగాలు చేసి అమెరికా వచ్చామని, కానీ, ట్రంప్ నిర్ణయంతో దారులు మూసుకుపోయాయనే భావన కలుగుతున్నది' అని ఓ తండ్రి చెప్తున్నారు. 'తమకు పుట్టే బిడ్డ ద్వారా పౌరసత్వం వస్తుందని భావించామని, ఇప్పుడు తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది' అని ఆయన ఆందోళన చెందుతున్నాడు. పిల్లల ద్వారా పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు చాలా రిస్క్ చేస్తున్నారు. నెలలు నిండకున్నా ముందస్తు ప్రసవాల కోసం సిద్ధమవుతున్నారు. దీనివల్ల తల్లీ బిడ్డలిద్దరికీ ప్రాణాపాయమని వైద్యులు చెప్తున్నా, పౌరసత్వమే జీవిత పరమావధిగా వారు భావిస్తున్నారని అక్కడి వైద్యుల మాటల్లో స్పష్టమవుతున్నది. అంటే, ఇప్పుడు పౌరసత్వం కోసమే ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపడం వల్ల.. ప్రసవం సమయంలో సమస్యలు గట్టెక్కినా.. ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? నెలలు నిండని బిడ్డ జీవితాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఊపిరితిత్తులు ఎదగకపోవడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లతో బాధపడాల్సి ఉంటుంది. ఉన్న ఊరు కన్నతల్లి వంటిదని మన పెద్దలు ఏనాడో చెప్పారు. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్లి జీవించినా తిరిగి రావాల్సింది సొంత గ్రామానికే. అయినా ప్రపంచం కుగ్రామమైన నేపథ్యంలో ఎవరు ఎక్కడ నివసిస్తే ఏమున్నది. అమెరికా పౌరసత్వ మోజులో పడి నిండు గర్భిణుల ప్రాణాలను పణంగా పెట్టడం భావ్యమేనా? భావితరాల బతుకు ను ప్రశ్నార్థకం చేయడం సమంజసమేనా? ముమ్మాటికీ కాదు. అందుకే%ూ% మాతృ దేశానికి దూరంగా జీవిస్తున్న భారతీయులు కనీసం మాతృత్వపు మాధుర్యాన్నైనా ఆస్వాదించాలి. ఎవరో దయతలచి ఇచ్చే పౌరసత్వం కోసం కన్న పేగును దూరం చేసుకోవద్దు. కడుపు కోతను మిగుల్చుకోవద్దు. అమ్మతనాన్ని అవహేళన చేయవద్దు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.



## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు

జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

**నోటి సమస్యలకు..**

జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెన్ను నొప్పికి..**

ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

**నిద్రలేమి సమస్యకు..**

రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా జామ ఆకులతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

### నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు


## 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

### వారాంతంలో కూడా భారీ నష్టాలు

## ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

**కరెన్సీ బలహీనత**

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

**టాప్ 5 లాసింగ్ స్టాక్స్**

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

**ఇక రంగాల వారీగా చూస్తే..**

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

**ప్పందాలు..**

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

## చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

**వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్**



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



**స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు**

**డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు**

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

**సిప్‌లు ఆకర్షణీయం**

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

**మున్ముందు అనిశ్చిత పరిస్థితులే..**

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

**33 న్యూ ఫండ్ ఆఫర్స్**

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు**

**సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేట్లరైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.


**సెన్సెక్స్ 30 షేర్లలో..**

టాటా స్టీల్, జొమాటో, ఎల్అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది.

ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

**రంగాలవారీగా..**

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.



# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



**2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ**

**మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎసటీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

**సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల**

కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

# రకుల్.. లెగ్స్ అందాలతో మైండ్ బ్లాక్!







రకుల్ ప్రీత్ సింగ్.. పంజాబీ బ్యూటీ అయిన అమ్మడు.. ఒకప్పుడు టాలీవుడ్ లో ఓ రేంజ్ లో అలరించిందన్న విషయం తెలిసిందే. వరుస సినిమాలతో చక్రం తిప్పింది. స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తన యాక్టింగ్ తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో వేరే లెవెల్ ఫ్యాన్స్ బేస్ ఆమె సొంతం. కాలేజ్ టైమ్ లోనే మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన రకుల్.. 2009లో కన్నడ మూవీ గిల్లితో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత కెరటం సినిమాతో తెలుగు, తమిళ భాషల్లో మెప్పించింది. అనంతరం వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ సినిమాతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది. అలా స్టార్ హీరోల సరసన నటించి ఆకట్టుకుందనే చెప్పాలి. అయితే తెలుగులో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కు మకాం మార్చేసింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ కూడా వరుస అవకాశాలు అందుకుంటున్న ముద్దుగుమ్మ.. అనుకున్నంతగా హిట్లు మాత్రం అందుకో లేకపోతుందనే చెప్పాలి. అయినప్పటికీ అవకాశాలు మాత్రం బాగానే వస్తున్నాయి. నాన్ స్టాప్ గా సినిమాలో సందడి చేస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో రకుల్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. రకరకాల ఔట్ ఫిట్స్ తో ఫోటోలు దిగుతూ చేసే సందడి వేరే లెవెల్. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. అందరినీ ఆకట్టుకుని ట్రెండింగ్ లో నిలుస్తుంటాయి. రీసెంట్ గా వన్ పీస్ షైనింగ్ డ్రెస్ లో వేసుకుని సందడి చేసింది రకుల్. ఫుల్ మోడ్రన్ గా ఆ డ్రెస్ లో అందాలు ఆరబోసింది.



రకరకాల పోజులు ఇచ్చి మైండ్ బ్లాక్ చేసిందనే చెప్పాలి. మెయిన్ గా లగ్స్ అందాలతో ఫిదా చేసిన ముద్దుగుమ్మ.. లుక్ బ్యాక్ ఎట్ మీ అంటూ ఇచ్చిన క్రేజీ క్యాప్షన్ ఇప్పుడు వైరల్ గా మారింది. ప్రస్తుతం రకుల్ పిక్స్.. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఫోటోలు అదిరిపోయాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని చెబుతున్నారు. ఎవర్ గ్రీన్ బ్యూటీ అని అంటున్నారు. గ్లామరస్ స్కిన్ తో ఫిదా చేసిందని పొగిడేస్తున్నారు.



# పక్కా ప్లానింగ్ తోనే మాస్ జాతర..?







మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం మాస్ జాతర సినిమా చేస్తున్నాడు. భాను భోగవరపు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ నిర్మిస్తున్నారు. ధమాకా తర్వాత రవితేజ భారీ స్థాయిలో సినిమాలు చేశాడు కానీ ఏ ఒక్కటి కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఐతే మాస్ జాతర మాత్రం మిస్ కాలిక్యులేషన్ అయ్యే ఛాన్సే లేదని అంటున్నారు. రవితేజలోని ఎనర్జీని పర్ఫెక్ట్ గా యూజ్ చేసుకుంటూ ఈ సినిమా చేస్తున్నారట. మాస్ రాజా ఫ్యాన్స్ కి నిజంగానే మాస్ జాతర ఇచ్చేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. రవితేజ ఫ్యాన్స్ ఈమధ్య మిస్ అవుతున్న కామెడీ, మాస్ మిక్స్ చేసి ఈ మాస్ జాతర సినిమాలో పెడుతున్నారట. అందుకే ఈ సినిమా టార్గెట్ చాలా పెద్దదిగా ఉంటుందని అంటున్నారు. అదీగాక ధమాకాతో సూపర్ హిట్ కొట్టిన హీరోయిన్ శ్రీలీల ఈ సినిమాలో నటిస్తుంది కాబట్టి ఆమెకు కూడా సినిమాకు కలిసి వచ్చేలా ఉంది. మాస్ మహారాజ్ రవితేజ సినిమాకు హిట్ టాక్ వస్తే ఆ సినిమా చేసే వసూళ్ల హంగామా తెలిసిందే. అందుకే మాస్ జాతర మేకర్స్ సినిమా అన్ని యాస్పెక్ట్స్ లో ఆడియన్స్ ని ఎంగేజ్ చేసేలా చూస్తున్నారట. సినిమా రష్ చూసే సినిమా రేంజ్ నెక్స్ట్ లెవెల్ అనేలా మాట్లాడుకుంటున్నారు. ఐతే సితార బ్యానర్ సినిమా నుంచి ఈమధ్య వస్తున్న సినిమాలన్నీ కూడా అదరగొడుతున్నాయి. వాటికి ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మాస్ జాతర మస్త్ జబర్దస్త్ ఎంటర్టైన్మెంట్ ఇంకా మాస్ ఆడియన్స్ కు ఫుల్ జోష్ ఇచ్చేలా ఉంటుందని అంటున్నారు. మాస్ జాతర నుంచి ఈమధ్య వచ్చిన టీజర్ ఇంప్రెస్ చేయగా ఇదే స్టఫ్ సినిమాలో ఉంటే మాత్రం ఫ్యాన్స్ కోరుతున్న హిట్ సాధించినట్టే లెక్క అని చెప్పొచ్చు. ఇంతకీ మాస్ జాతర టైటిల్ కి తగినట్టుగానే రిలీజైన థియేటర్ల దగ్గర జాతర ఏర్పడేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఈ సినిమా మీద రవితేజ కూడా ఫుల్ ఫోకస్ తో ఉన్నారని తెలుస్తుంది. సినిమా అన్ని విధాలుగా ఫ్యాన్స్ కి ఫీస్ట్ ఇచ్చేందుకు మాస్ రాజా కూడా కృషి చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి ఈ మాస్ జాతర మాస్ రాజా ఫ్యాన్స్ ఆకలి తీర్చుతుందా లేదా అన్నది చూడాలి. సినిమాను సమ్మర్ రేసులో దించాలనే ప్లాన్ లో ఉండగా రిలీజ్ ఎప్పుడన్నది మాత్రం ఇంకా నిర్ణయించలేదు.




# అఖండ 3కి పర్ఫెక్ట్ లీడ్..?

నందమూరి బాలకృష్ణ ఈమధ్య వరుస సినిమాలతో సూపర్ ఫామ్ లో ఉన్నాడు. రీసెంట్ గానే సంక్రాంతికి డాకు మహారాజ్ తో వచ్చి సక్సెస్ అందుకున్న బాలయ్య నెక్స్ట్ అఖండ 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే నెక్స్ట్ లెవెల్ అన్నట్టే లెక్క. బాలయ్య ని ఎలా చూపిస్తే ఫ్యాన్స్ ఊగిపోతారో బోయపాటికి బాగా తెలుసు అందుకే ఆయన సినిమాల్లో బాలకృష్ణ ఉగ్ర రూపం చూపిస్తారు. ఇక వీరి కాంబినేషన్ లో వచ్చిన అఖండ అయితే అప్పటివరకు ఉన్న బాలయ్య సినిమా రికార్డులను బ్రేక్ చేసి సరికొత్త సంచలనాలు సృష్టించింది. ఐతే ప్రస్తుతం ఆ సినిమా సీక్వెల్ గా అఖండ 2 సినిమా చేస్తున్నారు. అఖండ ఎంత హిట్ అయ్యిందో ఆ సీక్వెల్ ని అదే రేంజ్ లో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అందుకే ఈమధ్య జరిగిన మహా కుంభమేళాలో ఈ సినిమా షూటింగ్ చేశారు. ఇక ఇప్పుడు హిమాలయాల్లో కూడా షూట్ చేయబోతున్నారని తెలుస్తుంది. అఖండ 2 తో బాలకృష్ణ ఫస్ట్ టైం పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నారు.

అఖండ సినిమా నార్త్ ఆడియన్స్ కూడా ఇష్టపడ్డారు. అఖండ హిందీ డబ్బింగ్ కి మంచి వ్యూస్ వచ్చాయి. అందుకే అఖండ 2 ని డైరెక్ట్ గా రిలీజ్ చేసేలా చూస్తున్నారు. ఐతే అఖండ 2 తో బోయపాటి ప్లానింగ్ ఎవరు ఊహించని విధంగా ఉంటుందని అంటున్నారు. ముఖ్యంగా సినిమా లో బాలయ్య ఎలివేషన్స్, యాక్షన్ వేరే లెవెల్ అని తెలుస్తుంది. అంతేకాదు అఖండ 2 లో పార్ట్ 3 కి సంబందించిన అదిరిపోయే ట్విస్ట్ రివీల్ చేస్తారని తెలుస్తుంది.

అఖండ 2 చివర్లో అఖండ 3 కి లీడ్ ఇస్తారట. అఖండ 2 లో కథ వేరే మలుపు తీసుకోగా పార్ట్ 2 పూర్తి స్థాయిలో ఆధ్యాత్మికతతో ఉంటుందని అంటున్నారు. అంతేకాదు ఈ సినిమాలో బాలయ్య అఘోరా రోల్ మరింత పవర్ ఫుల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. మొత్తానికి బోయపాటి అఖండ ని చాలా ప్రెస్టీజియస్ గా తీసుకున్నారని అనిపిస్తుంది.

అఖండ 2 మాత్రమే కాదు అఖండ 3 కూడా ఉంటుందని పార్ట్ 2 లో మూడో భాగానికి సంబందించిన ట్విస్ట్ ఉంటుందని అది ఆడియన్స్ కి ఫ్యూజులు ఎగిరిపోయేలా చేస్తుందని చెప్పుకుంటున్నారు. మరి బాలయ్య, బోయపాటి ఏం చేస్తున్నారో కానీ అఖండ తరహాలో అఖండ 2 థియేటర్ లు కూడా ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోయేలా ఉన్నారని మాత్రం అర్థమవుతుంది.



# రీఎంట్రీకి రెడీ అయిన రంభ?

ఒకప్పుడు టాలీ వుడ్ లో స్టార్ హీరోయిన్లుగా చక్రం తిప్పిన వారంతా ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసి దూసుకెళ్తున్నారు. రమ్యకృష్ణ, ఖుష్బూ, మీనా, ఆమని, మధు బాల, ఇంద్రజ లాంటి ఎంతో మంది ఈ వయసులో కూడా బిజీగా ఉండటం చూసి ఆశ పుట్టిందో ఏమో కానీ అలనాటి అందాల తార రంభ కూడా ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయడానికి రెడీ అయినట్టు తెలుస్తోంది. 1992 లో రాజేంద్ర ప్రసాద్ తో కలిసి నటించిన ఆ ఒకట్టి అడక్కు సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన రంభ తక్కువ టైమ్ లోనే పెద్ద హీరోల సరసన నటించే ఛాన్స్ అందుకుని స్టార్ హీరోయిన్ అయిపోయింది. డెబ్యూ తర్వాత వచ్చిన ఏవండీ ఆవిడ వచ్చింది మూవీ కూడా బ్లాక్ బస్టర్ అవడంతో రంభకు వరుస అవకాశాలు దక్కాయి. ఆ తర్వాత చిరంజీవి, వెంకటేష్, జగపతి బాబు, సుమన్ తో కలిసి వరుస పెట్టి సినిమాలు చేసింది. రంభ నటించిన సినిమాల్లో ఎక్కువ సక్సెస్ అవడం వల్ల ఆమెకు విపరీతమైన క్రేజ్ పెరిగింది. రంభ క్రేజ్ గురించి ఇప్పటి జెనరేషన్‌కు తెలియక పోయినా ఆమె పేరు మాత్రం అందరికీ తెలుసు. రంభకు ఎంతో మంది కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. మహా సముద్రం సినిమాలో డైరెక్టర్ అజయ్ భూపతి రంభ కటవుట్ పెట్టి మరీ ఆమెపై ఓ సాంగ్ ను రాయించాడంటే తన క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మూవీలో స్పెషల్ సాంగ్ లో డైరెక్టర్ ఈవీవీ రంభనే కావాలని పట్టుబట్టి మరీ తీసుకునేంత క్రేజ్ ను రంభ ఆ రోజుల్లో సంపాదించుకుంది. కానీ 1999 తర్వాత ఆమెకు వరుస ఫ్లాపులు పడటంతో సినిమాల నుంచి కొంత గ్యాప్ తీసుకుని పెళ్లి చేసేసుకుంది. ఆ తర్వాత అల్లు అర్జున్ దేశముదురు, ఎన్టీఆర్ యమదొంగలో స్పెషల్ సాంగ్స్ లో మెరిసి అందరితో వావ్ అనిపించుకున్న రంభ, 2008లో చేసిన దొంగ సచ్చినోళ్లు మూవీ తర్వాత ఇండస్ట్రీకి మొత్తానికి దూరమైపోయింది. మధ్యలో రంభ దగ్గరకు ఆఫర్లు వెళ్లినా వాటన్నింటినీ రంభ సున్నితంగానే తిరస్కరించింది. అయితే సినిమాల మీద ఫోకస్ చేయడానికి తనకు ఇదే కరెక్ట్ టైమ్ అని రంభ ఇప్పుడు చెప్పడం చూస్తుంటే అలనాటి తార రీఎంట్రీకి రెడీ అయిపోయిందని అర్థమైపోతుంది. మరి సరైన కథతో వెళ్లి రంభను ముందుగా ఎవరు ఇంప్రెస్ చేస్తారో చూడాలి.



# అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. మొదటి ఆయుధం క్లిక్కయినట్లేనా?



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. రీసెంట్ గా పట్టుదల మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా నిరాశపరిచింది. ఇప్పుడు ఆయన ఫుల్ యాక్షన్ మూవీ గుడ్ బ్యాట్ అగ్లీతో థియేటర్లలోకి వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఏప్రిల్ 10న రిలీజ్ కానుందీ చిత్రం. అధిక్ రవిచంద్రన్ తెరకెక్కిస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీలో త్రిష్ హీరోయిన్ గా నటిస్తోంది. రీసెంట్ గా వారిద్దరూ పట్టుదలతో సందడి చేయగా.. ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఇప్పటికే ఆడియన్స్ లో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కచ్చితంగా మూవీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో రీసెంట్ గా మేకర్స్ ప్రమోషన్ లో భాగంగా మొదటి ఆయుధంగా టీజర్ ను రిలీజ్ చేశారు. అయితే దీనికి అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. మూవీ సూపర్ హిట్ పక్కా అని ఫిక్స్ అయిపోయారు ఫ్యాన్స్. ఫుల్ హ్యాపీగా కూడా ఉన్నారు. సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. గుడ్ బ్యాడ్ అగ్లీతో అజిత్ కు మంచి విజయం కచ్చితంగా దక్కుతుందని అంటున్నారు. సినిమాలో అజిత్ రోల్ డిఫరెంట్ షేడ్స్ తో ఉన్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. టీజర్ స్టార్టింగ్ లో రెడ్ డ్రాగన్ గా ఆయనను పరిచయం చేశారు మేకర్స్. ఆ తర్వాత వివిధ గెటప్స్ లో ఓ రేంజ్ లో కనిపించారు. లుక్స్ అన్నీ అదుర్స్. ముఖ్యంగా అజిత్ యంగ్ వెర్షన్ అయితే వేరే లెవెల్ అని చెప్పాలి. జోక్స్, డైలాగ్స్ తో మెప్పించారు. టీజర్ లో అజిత్ యాక్షన్ సన్నివేశాలు ఆడియన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి. కొత్త కాన్సెప్ట్ తో డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ మూవీ తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ అసాధారణమైనదాన్ని ప్రయత్నిస్తున్నారని చాలా స్పష్టంగా ఉంది. దీంతో అభిమానులకు ఆయన ఫుల్ మీల్స్ ఇవ్వనున్నారని క్లియర్ గా అర్థమవుతోంది. ఇక మూవీ విషయానికొస్తే.. గుల్షాన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ సమర్పణలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్ తో సినిమాను నిర్మిస్తున్నారు. సునీల్, ప్రసన్న తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మరి సమ్మర్ కానుకగా రిలీజ్ కానున్న గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332